విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 23 సెప్టెంబరు 2024 8 పేజీలు

ఎండిన రైతు గుండె!

- లక్షల క్యూసెక్కుల సాగు నీరు సముద్రం పాలు
- రైతుల వ్యవసాయానికి సాగు నీరు ఏది ?
- అధికారులకు సాగునీటిపై ముందాలోచన లేదా ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కారణంగా అధిక వర్షాలు నమోదు కావడంతో కృష్ణానదికి లక్షల క్యూసెక్కుల నీరు ఎగువ నుండి రావడంతో నదీ పరివాహాక ప్రాంతాల్లో లంక భూములు ముంచుతూ -మిగతా 2 లో ...

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉపాధ్యాయులకు పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాధ రెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గ సమావేశం గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముఖ్యఅతిధిగా విచ్చేసిన రఘునాధ రెడ్డి మాట్లాడుతూ సరెండర్ లీవ్ బిల్లులు 2022 నుంచి ఇప్పటివరకు క్రెడిట్ కాలేదన్నారు. ఏపీజీఎల్ఐ లోన్, ఫైనల్ పేమెంట్స్, చాలా కాలం నుంచి బకాయిలు ఉన్నాయని, పీఎఫ్ లోన్స్, ఫైనల్ పేమెంట్స్ కూడా గత మార్చి నుంచి ఎటువంటి సొమ్ములు జమ కాలేదన్నారు. మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లు కూడా చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆర్థిక బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోకపోతే ఉద్యమకార్యాచరణ ప్రకటించవలసి వస్తుందని తెలియజేశారు. ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసెఫ్ సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రాథమిక విద్య మనుగడకు ప్రశ్నార్థకమైన జీఓ 117ను వెంటనే రద్దు -మిగతా 2 లో ...

రూ.50లక్షల విలువైన
400 ఫోన్లు రికవరీ

- సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా సెల్ ఫోన్ల చోరీలకు సంబంధించిన 400 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు సీపీ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. ఆదివారం విజయవాడ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. మొబైల్ ఫోన్ రికవరీ డ్రైవ్ లో భాగంగా రికవరి చేసిన 400 మొబైల్ ఫోన్లను బాధితులకు సీపీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ ఈ మూడవ విడత రికవరీ ఫోన్ల విలువ సుమారుగా రూ. 50 లక్షలు ఉండవచ్చన్నారు. చాట్‌బాత్ పోర్టల్ల ద్వారా ప్రజల వద్ద నుండి దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఫిర్యాదు దారులు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు, పోలీసులకు ఫిర్యాదు చేస్తే, పోలీసులు ఐయంఈఐ నెంబర్లు, అడ్రస్ ప్రూఫ్‌లను పోర్టల్‌లో నమోదు చేస్తార తెలిపారు. ఫోన్లను రకవరీ చేసి బాధితులకు అందజేయడం జరుగుతోందన్నారు. తమిళ నాడు, తెలంగాణ, కేరళా ఇతర రాష్ట్రాల్లో రికవరీ చేయడం జరిగిందని అన్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అద్భుతమైన టెక్నాలజీ తయారు చేసింది. చాట్ బాట్ ద్వారా కొన్ని ఫోన్లను రికవరి చేసి -మిగతా 2 లో ...

కూలీలను మోసం చేసిన నందిగం సురేష్ : సాంబయ్య-5

పేదల సంక్షేమమే లక్ష్యం

మంత్రి నాదెండ్ల మనోహర్

విశాలాంధ్ర, తెనాలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం తరఫున చేసి సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆదివారం తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖమాత్యులు నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, జనసేన, తెలుగుదేశం, బిజెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వం 100 రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన సంక్షేమం గురించి ఆయన తెలియజేశారు. తమ ప్రభుత్వానికి పేదప్రజలే లక్ష్యమని, ప్రజలు ఏదైతే తమ నుండి కోరుకున్నారో అటువంటి మంచి పాలనను అందించగలిగామని తెలియజేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయిని ప్రక్షాళన చేద్దామనుకున్నామని చెబుతూ 80 శాతం నిర్మూలించగలిగామని చెప్పారు. మునిసిపాలిటీలు, ఆరోగ్య ఆసుపత్రులు, ఆరోగ్య శాఖలలో -మిగతా 2 లో ...

వైద్యం వికటించి మహిళ మృతి

ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ధర్నా

విశాలాంధ్ర-నరసరావుపేట : పట్టణంలోని అంజిరెడ్డి హాస్పిటల్లో వైద్యం వికటించి మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆదివారం ఆస్పత్రి ఎదుట ధర్నా చేసి, దాడికి పాల్పడ్డారు. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని శివ సంజీవయ్య కాలనీకి చెందిన గూడూరు జ్యోతి (33) ఐదు రోజుల క్రితం గ్యాస్ సమస్యతో ఆసుపత్రిలో చేరింది. ఆస్పత్రి నిర్వహకులు ఆరోగ్యశ్రీ వర్తించదు డబ్బులు చెల్లించాలని చెప్పటంతో సరేనని వైద్య చికిత్సలు చేయిస్తున్నారు. ఇంతలో వైద్యులు ఆమె మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. డాక్టర్ల నిర్లక్ష్యం, వైద్యం వికటించటంతో జ్యోతి మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు ఆసుపత్రిపై దాడికి పాల్పడ్డారు. ఆస్పత్రి నిర్వాహకులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కూల్చిన డివైడర్ కథ తేలేనా...?

-వివరాలు 4లో..

రాత్రుళ్లు గస్తీ ముమ్మరం

ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : నేటి నుండి రాత్రి గస్తీ ముమ్మరం చేసి నేరనియంత్రణ మరియు రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలను చేపట్టాలని కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు అధికారులను ఆదేశించారు. ఆదివారం అధికారులతో సమావేశమై వారికి దిశా నిర్దేశం చేస్తూ రాత్రి వేళ పకడ్బందీగా గస్తీ విధులు నిర్వహించాలని దానిలో భాగంగా నైట్ రౌండ్స్ ఆఫీసర్స్ నిరంతరం బీట్ పాయింట్స్ తనిఖీ చేసి ప్రార్థన మందిరాలు ఏటీఎంలు వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఇటువంటి నేరాలు జరగకుండా చూడాలని అన్నారు. హైవేలలో డయల్ 100 హైవే మొబైల్ వాహనాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు

ఫేస్ వాష్ చేసుకునే విధంగా వాష్ అండ్ గో నిర్వహించి వారికి అవగాహన కలిగించాలన్నారు. అనుమానిత వాహనాల తనిఖీ చేయాలన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ఎండిన రైతు గుండె!

సముద్రం పాలైంది. లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నప్పటికి సాగు నీటిని సక్రమంగా అందించే ఇరిగేషన్ అధికారులకు ముందస్తు ఆలోచన లేకపోవడంతో రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పంట పొలాలను చంపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆ తరువాత ఎగువన ఉన్న ప్రాజెక్టుల్లో నీరు సంమృద్ధిగా ఉన్నప్పటికి అధికారుల అనాలోచిత విధానాలతో దివిసీమలోని నాగాయలంక, కోడూరు మండలాల్లో పంట పొలాలకు సాగు నీరు అందక నెర్రలు కొట్టి పంట పొలాలు చనిపోతు న్నాయి. సాగు నీరో రామచంద్రా అంటూ రైతులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినప్పటికి ఫలితం శూన్యం. అధిక వర్షాలు నమోదు అయ్యి 20 రోజులు కావస్తున్న పంట కాలువలకు పూర్తి స్థాయిలో సాగు నీరు విడుదల చేయకపో వడంతో సాగు నీటిని పంట పొలాలకు మళ్ళించే విషయంలో రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. నాగాయలంక, కోడూరు మండలాల్లో సాగు నీరు అందక పంట పొలాలన్నీ చచ్చిపోతున్నాయి. ఆ పంట పొలాలను చూసి రైతులు పంట చేనులోనే కూలబడిపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో సాగు నీటిని అందించి చనిపోతున్న రైతుల పంట పొలాలకు ఊపిరి పోయాలని రైతులు కోరుతున్నారు.

పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

చేయాలని, ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగు మధ్యమాన్ని కొనసాగించాలని, శాశ్వత బదిలీ కోడ్ రూపొందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో యాప్ భారంతో సతమతమౌతున్నారని, కావున వాటిపై తగు నిర్ణయం తీసుకుని వారిని బోధనకే పరిమితం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు మాట్లాడుతూ మునిసిపల్ ఉపాధ్యాయుల అప్‌గ్రెడేషన్, పీఎఫ్ సమస్యలను తక్షణం పరిష్కరించాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పదవి విరమణ వయస్సును 62 సంవత్సరాలు పెంచాలని, సరిసర్దుబాటులోని అసంబద్ధతలను పరిష్కరించడానికి గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సంఘ కార్యకర్తలు అందరూ హక్కులు, బాధ్యతలను రెండు కళ్ళుగా భావిస్తూ సంఘ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ అదే విధంగా పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా ఉన్నత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రామచంద్రయ్య, ఉపాధ్యక్షులు కె.జోజప్ప, జిల్లా గౌరవాధ్యక్షులు ఏవీ ప్రసాద్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు డీవీ సుబ్బారావు, వై.శ్యాంబాబు, కె.సద్గుణరావు, ఎండీ సాలార్ బేగ్, మధుబాబు, జి.మిధున్, హనుమంత ప్రసాద్, మస్తాన్ రావు, ఏడుకొండలు, పి.ప్రసాద్, పి.దిబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.50లక్షల విలువైన 400 ఫోన్లు రికవరీ

బాధితులకు న్యాయం చేయడం జరుగుతోందన్నారు. సైబర్ క్రైమ్ సిటిజన్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇప్పటి వరకు 18000 మంది వరకు సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. మరో రెండు, మూడు నెలల్లో నాలుగు లక్షల మంది సైబర్ సిటిజన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్యూ ఆర్ కోడ్ ద్వారా ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవచ్చన్నారు. అందరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి చెప్పారు. 1930 ని ప్రజలోకి తీసుకువెళ్లాలి. పోలీస్ వేషధారణలో కాల్ చేసి కొంతమంది పోలీసుల మని బెదిరిస్తూ మీ ఫోన్ హ్యాక్ చేసి డబ్బులు కాజేస్తారు. అలాంటి వాటిని నమ్మవద్దు. ఒకరు అలాగే 1.7 కోట్ల నగదును పోగొట్టుకున్నారు. మీరు 1930కి కాల్ చేస్తే ఆయా అకౌంట్ లను ఫ్రీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం 1785 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి, తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. మొదటి విడతగా 307, రెండవ విడతగా 628 రికవరీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ గౌతమిషాలి, ఏడీసీపీ జి.రామకృష్ణ, ఎం.రాజారావు, సైబర్ క్రైమ్ అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

మెరుగైన వైద్య సేవలందిస్తున్నామని చెప్పారు. ఇటీవల భారీగా కురిసిన వర్షం, వరదలతో నష్టపోయిన రైతాంగానికి కౌలు రైతాంగానికి ఎన్డీఏ కూటమి వారి సంక్షేమాన్ని అందిస్తుందని అన్నారు. స్వార్థం కోసం స్వలాభం కోసం తాము రాజకీయాలలోకి రాలేదని, ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు తోడు తమ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ నూతన ఆలోచనలతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటున్నామని చెప్పారు. అధికారులు కూడా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని మంత్రి మనోహర్ సూచించారు. సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తెనాలి నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బండారు రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్మాయిల్ బేగ్, దివ్వెల మధుబాబు, అమ్మిశెట్టి హరికృష్ణ, హరిదాసు గౌరీశంకర్, మామిడిబత్తుల సుబ్రహ్మణ్యం, దంతాల కిరణ్ కుమార్, జాకీర్‌హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

గోపాలరావు మృతి తీరని లోటు

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ నగర సీనియర్ సభ్యుడు, ప్రజా కళాకారుడు పంచదార్ల గోపాలరావు మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి కళారంగానికి తీరని లోటని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. ఇటీవల మరణించిన గోపాలరావు సంస్మరణ సభ నైనవరంలోని ఆయన నివాసం వద్ద ఆదివారం సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధత, క్రమశిక్షణ గల గోపాలరావు కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర వహించారని చెప్పారు. తన యావత్తు కుటుంబ సభ్యులను కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులయ్యేటట్లు చేశారని తెలిపారు. తమ్మిన పోతరాజు స్ఫూర్తితో బాల సంఘం నాటి నుండి కమ్యూనిస్టు పార్టీలో పనిచేశారని గుర్తు చేశారు. సుమారు 70 సంవత్సరాలు పాటు పనిచేసిన గోపాలరావు మృతి సీపీఐకి తీరని లోటు అన్నారు. గోపాలరావు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్ మాట్లాడుతూ ఒక మంచి కళాకారుడిని ప్రజా నాట్య మండలి కోల్పోయిందన్నారు. కళల పట్ల మక్కువతో అనేక పాత్రలు పోషించారని అందులో ముఖ్యంగా గోపాలరావు వేసిన మహాత్మా గాంధీ వేషం మంచి పేరు తెచ్చి పెట్టిందన్నారు. ఆయన లేని లోటు ప్రజానాట్య మండలికే కాకుండా కళా రంగానికి తీరని లోటన్నారు. పెద్దగా చదువు లేకపోయినా చదువుకున్న వారితో చెప్పి అనేక నాటికలు రాయించుకునే వారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, మాజీ కార్పొరేటర్ డీవీ రమణబాబు, పార్టీ నాయకులు కరోతి వెంకటేశ్వరరావు, వై.జోసఫ్,ప్రజానాట్యమండలి నాయకులు శర్మ,ఎస్.కే.నజీర్, డి.సూరిబాబు, జానీ, రంగారావు, సీపీఎం నాయకులు మాజీ సర్పంచ్ మాతంగి ఆంజనేయులు వైసీపీ నైనవరం కన్వీనర్ దావు వెంకటేశ్వరావు రాష్ట్ర ప్రజానాట్యమండలి నాయకులు ఆరేటి రామారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చీర్ల రామస్వామి పూర్ణయ్య, లంకా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల అభ్యున్నతికి ఏచూరి కృషి

విశాలాంధ్ర-తిరువూరు: తాడిత, పీడిత ప్రజల అభ్యున్న తికి అనేక పోరాటాలు చేసిన సీపీఎం నేత సీతారం ఏచూరి అని సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్ అన్నారు. స్థానిక సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లో ఆదివారం ఏచూరి సంతాప సభలో ఆయన పాల్గొని, సీపీఐ తిరువూరు నియోజకవర్గ సమితి, పట్టణ సమితి తరుపున నివాళులర్పించారు. ఉదయ్ మాట్లాడుతూ అనేక ఉద్యమాల్లో పాల్గొని అంచలంచలాగా ఎదిగిన వ్యక్తి అనీ, దేశ విదేశాల్లో పార్టీ కార్యక్రమాలను గురించి పాటించవలసిన కర్తవ్యాలు గురించి ఎప్పటికప్పుడు కార్యకర్తలకు వివరించే వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్కే నాగుల్ మీరా, సీపీఎం నాయకులు సాని కొమ్ము నాగేశ్వర రెడ్డి, ప్రజా సంఘం నాయకుడు గద్దల ఆదాం ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు తాళ్ళూరి రామారావు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామి దాస్, పట్టణం అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు బొడ్డు ప్రకాశరావు, గంజా కృష్ణ మోహన్,బార్ అసోసియేషన్ ప్రతినిధులు సంకు రాత్రి జనార్దనరావు, జనసేన నాయకులు అప్పికట్ల కుమార్ పాల్గొన్నారు.

సీపీఐ సభ్యురాలు పడాల చంద్రకళ మృతి

విశాలాంధ్ర-విజయవాడ: కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలు, దివంగత సీపీఐ నేత పడాల సన్యాసిరావు మరదలు పడాల చంద్రకళ (75) ఆదివారం స్థానిక బ్రహ్మానందరెడ్డి నగర్‌లోని ఆమె నివాసం మృతి చెందారు. ఆమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె కుటుంబ మొత్తం కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తున్నారు. ఆమె మహిళా సమాఖ్య నిర్వహించే అనేక కార్యక్రమాల్లో చురుక్కుగా పాల్గొనేవారు. చంద్రకళ మరణవార్త తెలుసుకున్న సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యురాలు ఇజ్జాడ లక్ష్మి సంతాపం తెలిపారు. ఆమె మరణం 6వ డివిజన్‌లో సీపీఐ పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆమె కుటుంబ సభ్యులు సానుభూతి తెలిపారు. చంద్రకళ మరణ వార్త తెలుసుకున్న సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు అప్పురబోతు రాము, 6వ డివిజన్ కార్యదర్శి పడాల కనకారావు, సహాయ కార్యదర్శి అలబాని అసిరినాయుడు, 24వ డివిజన్ కార్యదర్శి ముగడ కరుణాకర్, సీపీఐ 6వ డివిజన్ కమిటీ సభ్యులు లాల్‌మోహన్, నాజాని పాపినాయుడు, రమణ, వైసీపీ నాయకులు ఇజ్జాడ తేజ, టీడీపీ నాయకులు పడాల గంగాధర్ తదితరులు చంద్రకళ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. సోమవారం ఉదయం 10 గంటలకు పడాల సన్యాసిరావు యువజన గ్రంథాలయం వద్ద నుంచి చంద్రకళ అంతిమయాత్ర ప్రారంభమవుతుందని, స్వర్గపురిలో అంత్యక్రియలు నిర్వహించటం జరుగుతుందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజా గాయకుడు గోపాలంకు నివాళి

విశాలాంధ్ర-విజయవాడ: సుప్రసిద్ధ సినీ సంగీత దర్శకులు, ప్రజా గాయకులు బి. గోపాలం 20వ వర్ధంతి సందర్భంగా మంగళగిరి సాహితీ కళావేదిక, ప్రజా నాట్యమండలి, అరసం సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన సభలో ఆయన చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పిస్తున్న పోట్లబత్తుని లక్ష్మణరావు, గుత్తికొండ ధనుంజయ, నన్నపనేని నాగేశ్వరరావు, గని, గోలి సీతారామయ్య, బొల్లిముంత కృష్ణ, కంచర్ల కాశయ్య ప్రభుతులు.

వరద బాధితులకు ఎంపీఎం చారిటబుల్ ట్రస్ట్ చీరలు, దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: బుడమేరు వరదలతో నష్టపోయిన బాధితులకు ఎంఎంఎం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజాశక్తి నగర్, కండ్రిక ప్రాంతాల్లో 500 కుటుంబాలకు ఆదివారం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ మహంతి వాసుదేవరావు మాట్లా డుతూ వరదతో దిగువ ప్రాంతానికి చాలా వాటిల్లిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులను ఆదుకుందని, ఇంకా వారికి ప్రభుత్వం సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోర్లీ కోటేశ్వరరావు, కలిశెట్టి అప్పానాయుడు, రౌతు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.12 లక్షల విలువైన నాలుగు లారీల వస్తు సామాగ్రి పంపిణీ

వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజులు పాటు నిరంతర సేవలు అందించి, ముంపు నుండి బాధితులను కాపాడిన కస్టమ్స్, జీఎస్టీ అధికారులు ఇప్పుడు అదే బాధితులకు అండగా నిలుస్తూ, సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కేంద్ర కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో.. ఆశాఖ అధికారులు ఆదివారం విజయవాడలోని వివిధ ముంపు ప్రాంతాలలోని బాధితులకు నాలుగు లారీల సరుకును వస్తు, వస్త్ర రూపేణా అందచేశారు. ఆటోనగర్ కస్టమ్స్ రాష్ట్ర కార్యాలయం వద్ద రిలీఫ్ కిట్లతో కూడిన నాలుగు వాహనాలకు సాధు నరసింహారెడ్డి ఆదివారం జెండా ఊపి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ... వరద బాధితులకు సాయం అందించేందుకు ' బాక్స్ ఆఫ్ కైండ్ నెస్ ' అనే కార్యక్రమం ద్వారా ఎనిమిది రోజుల పాటు ఏపీలోని వివిధ కస్టమ్స్, జీఎస్టీ శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల ద్వారా ఎన్నో విలువైన వస్తు సామాగ్రి, నిత్యావసర సరుకులు, వివిధ రకాల వస్త్రాలు సేకరించామన్నారు. బాధిత కుటుంబాలను తమ సిబ్బంది ద్వారా ముందుగానే గుర్తించి, వారికి ముందుగా టోకెన్లు ఇవ్వడం వల్ల పంపిణీ సజావుగా జరుగుతుందన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ 10వ వార్షికోత్సవంలో ముంపు బాధితులకు స్వచ్ఛమైన సేవలందించగలిగే తమ లక్ష్యం నెరవేరిందన్నారు. బాధితులకు సాయం అందించేందుకు తమ ఉద్యోగులు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు.

బైక్ కేసుల్లో నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): బైక్ కేసుల్లో సత్యనారాయణపురం పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. బావాజీపేటకు చెందిన హేమంత్‌కుమార్ చెడువ్యస నాలకు అలవాటుపడి బైక్ దొంగతనాలు చేసేవాడు. జిల్లా ఎస్పీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు సత్యనారాయణపురం సీఐ వై.బాల రాజజీ, ఎస్సై షబ్బీర్ ఆధ్వర్యంలో హేమంత్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని నాలుగు కేసుల్లో నాలుగు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశారు.

అర్తమూరు మాజీ సర్పంచ్ భూపతి ప్రణీత మృతి

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అర్తమూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ భూపతి ప్రణీత (35) శనివారం సాయంత్రం మృతిచెందారు. కొన్ని రోజులుగా మెదడు సంబంధిత వ్యాధితో విజయ వాడలోని ఒకప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ప్రణీత శనివారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అర్తమూరు పంచాయతీకి రిజర్వేషన్ కావడంతో సామాన్య కుటుంబం నుండి ఎస్సీ కోటాలో భూపతి ప్రణీత సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ప్రణీత భర్త భూపతి రమేష్ తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. మృతురాలు ప్రణితకు ఇద్దరు కుమార్తెలు కలరు. ఈమె మృతికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, మండల టిడిపి శ్రేణులు మృతదేహన్ని సందర్శించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-అవనిగడ్డ : అగ్ని మాపక కేంద్రం పరిధిలోని నాగాయలంకలో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రూ. 1. 50 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు స్టేషన్ ఫైర్ అధికారి పిఎస్‌వివి ప్రసాద్ ఆదివారం చెప్పారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎం ధర్మారావు తండ్రి నాంచారయ్యకు చెందిన పశువులపాక, వరిగడ్డి వామి దగ్ధం అయ్యా యని, ఈ అగ్నిప్రమాదంలో 2 లక్షల ఆస్తిని కాపాడగలిగామని చెప్పారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-పెడన: అకాల వర్షాలతో పెడన చేనేత కార్మికుల ఆర్థిక, ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంటరి, వృద్ధ మహిళా చేనేత కార్మికులకు బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. పెడన మాజీమున్సిపల్ ఛైర్మన్, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు బందారు ఆనంద ప్రసాద్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పిచ్చుక ఫణికుమార్, కీర్తిశేషులు నున్న యల్లమందయ్య కుమారుడు కీర్తిశేషులు నున్న మోక్షా నందరావుల జ్ఞాపకార్థం మోక్షానందరావు కుమారుడు ఐర్లాండ్‌లో నివాసం ఉంటున్న నున్న రమేష్, త్రివేణి దంపతులు బియ్యం, నిత్యావసరమైన సరుకులను 52 మంది చేనేత కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నక్కారాజేంద్రప్రసాద్, కట్టా హేమచంద్రరావు ,నున్న ప్రసాద్, ఆకురాతి జనార్ధన్, పిచ్చుక ఫణికుమార్ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు చేనేతకార్మికులు పాల్గొన్నారు.

అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఎక్సరే సాహితీ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సినీ సాహిత్య పరిశోధకులు డాక్టర్ పైడిపాల వ్యాస సంపుటితో రూపొందిన అక్షర శిల్పి ఆత్రేయ పుస్తకావిష్కరణ జరిగింది. సభాధ్యక్షులుగా ఎక్సరే అధ్యక్షుడు కొల్లూరి వ్యవహరించి ఆత్రేయ సాహిత్యం సామాన్యులకు అర్థమయ్యే విధంగా రచయిత వ్రాసారన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు, కోశాధికారి చామర్తి వెంకటసుబ్బయ్య తదితరులు నిర్వహణ చేశారు. ముఖ్యఅతిథిగా ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పుస్తకావిష్కరణ చేసి మాట్లాడుతూ మన సుకవి మనసుకవి ఆత్రేయ అని అన్నారు. మనిషి జీవితాలను అధ్యయనం చేసి తన మనసుతో ఆణిముత్యాలైనటువంటి పాటలను అందించి తెలుగు భాష గొప్పదనాన్ని చాటటమే కాక తన కీర్తికి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. విశిష్ట అతిథిగా ప్రముఖ చలనచిత్ర దర్శకులు ఎస్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మనిషికి మనసు ఉంటుందని తెలియజేసి మనసుతో ఆలోచింప చేయగలిగే అజరామరమైన పాటలను ఆయన తెలుగు చిత్రసీమకందించారన్నారు. ప్రధమ కృతిని డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి అందుకుని మాట్లాడుతూ ఆత్రేయ మానసిక కవితా వైద్యుడన్నారు. వేదికపై పాత్రికేయులు రెంటాల జయదేవ్ పుస్తక సమీక్ష చేశారు. డాక్టర్ పైడిపాల పుస్తకాలను అతిథులకు అందజేశారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి : మంత్రి రవీంద్ర

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి, అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రత్యేక పథకాలు రూపకల్పన చేస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా ఉపయోగించి మత్స్యకారులకు మరింత ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. ఆదివారం గాంధీనగర్‌లోని రామా ఫంక్షన్ హాల్ లో మాజీ మంత్రి, పూర్వ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంప్ర దాయ మత్స్యకారుల ఆత్మీయ సభ నిర్వహించారు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ మోపిదేవి వెంకటరమణ రావు లాంటి ప్రజానాయకుడు టీడీపీ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. మత్స్యకారుల ఐక్యత కొరకు ఇటువంటి ఆత్మీయ సమాసాలు ఏర్పాటు చేయడంఅభినందనీయం, స్వాగతనియం అంటూ గతంలో కూడా అనేక మత్స్యకారుల ఐక్యత సమావేశాలు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మాజీ ఎంపీ మోపిదేవి వెంకట రమణమాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారని ఎంపీపీ నుంచి ఎంపీ వరకు అంచలంచలుగా కష్టపడి పైకి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుచంద్రమౌళి మాజీ శాసన మండల సభ్యురాలు కర్రి పద్మశ్రీ బడుగు శ్రీకాంత్, జల్లా గోపీనాథ్, ఒడుకు గోపి, నరేంద్ర, మల్లాడి రాజు, కొక్కిలిగడ్డ మహేష్, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం మల్లీడు రాంబాబు జనసేన రాష్ట్ర నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు బర్రి ప్రసాద్, తెలంగాణ అగ్ని కుల క్షత్రియ సంఘం అధ్యక్షులు టి.వి. రావు, నెయ్యల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటా గోపి, పట్టపు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. గోవింద్, వాడబలిజ రాష్ట్ర నాయకులు ముత్యాలు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు పాల్గొన్నారు.

లబ్ధిదారుల అభ్యంతరాల నమోదు పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన లబ్ధిదారుల జాబితాను ఆయా సచివాలయాల్లో అభ్యంతరాల నమోదు, పరిశీలనకు ఉంచినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర తెలిపారు. కండ్రిక, పాయికాపురం, ప్రకాష్‌నగర్, వాంబే కాలనీ, రాజీవ్‌నగర్ ప్రాంతాల్లో ఆదివారం పర్యటించిన కమిషనర్ లబ్ధిదారుల జాబితాలను పరిశీలించారు. ఈ సందర్భంగా లాయన మాట్లాడుతూ నగరంలో వరద ప్రభావితమైన 32 వార్డుల సచివాలయాల్లో వరద వల్ల ప్రజలకు కలిగిన నష్ట గణన, తరువాత వచ్చిన లబ్ధిదారుల జాబితాను 32 వార్డులో ఉన్న సచివాలయాల్లో ప్రదర్శించారని, వాటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ప్రజలు వాటిని స్పెషల్ ఆఫీసర్, జిల్లా ఆఫీసర్‌కు తెలియజేయవచ్చని తెలిపారు. నగరపాలక సంస్థ శనివారం ప్రకటించగా దానికి ప్రతిస్పందనగా ఆదివారం 32 వార్డుల్లోని సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాను ప్రజలు చూసుకోవడమే కాకుండా అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కేవలం ఆదివారమే కాకుండా సోమవారం కూడా వారి అభ్యంతరాలను తెలుపవచ్చని వివరించారు.

వీఎంసీలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

నగర ప్రజలు తమ సమస్యల తక్షణ పరిష్కారానికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు నగరంలోని మూడు జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించటం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర ఆదివారం తెలిపారు. ప్రతి సోమవారం ప్రజలు ఉదయం 10 పదిగంటల నుండి తమ ఫిర్యాదులను ఆయా కార్యాలయాల్లో అందజేసి పరిష్కరించుకోచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అనర్హులకు ప్రదోన్నతులా..? : ప్రసన్న

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): డిపార్ట్మెంటల్ టెస్ట్ పాసై కూడా ప్రమోషన్ లేక చాలా బాధపడుతున్నాం.. అలాంటిది డిపార్ట్‌మెంటల్ టెస్ట్ పాస్ కాకుండా జీవో 154 ద్వారా వీఆర్వో గ్రేడ్-1 నుండి సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన రెండు సంవత్సరాలు పూర్తయిన డిపార్ట్‌మెంటల్ టెస్ట్ పాస్ కాని అనార్హులు తక్షణమే వీఆర్వోలుగా తిరిగి రివర్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఏపీ డైరెక్టు రిక్రూట్మెంట్ విఆర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పి. ప్రసన్న కుమార్ తెలిపారు. ఆదివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏపీ డైరెక్టు రిక్రూట్మెంట్ వీఆర్వో అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీలు, పీజీలు కష్టపడి చదివిన మేము డిపార్ట్మెంటల్ టెస్ట్ పాసై కూడా ప్రమోషన్ లేక చాలా బాధపడుతున్నాం, అలాంటిది డిపార్ట్మెంటల్ టెస్ట్ పాస్ కాకుండా పదోన్నతులు పొందారన్నారు. ప్రస్తుత జీవో 154 ప్రకారం సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొంది డిపార్ట్మెంట్లుసర్వే టెస్టులు పాస్ కానీ అనార్హులు లైన వారిని వెంటనే తిరిగి వీఆర్వోలుగా తక్షణమే రివర్స్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ వీఆర్వో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బి.కే.వి. మురళి, రాజు,ట్రెజరర్ ఎం రాజ మోహన్ రావు, బి కోటేశ్వరరావు , సి నాగేంద్ర, కోఆర్డినేటర్ బి బాలాజీ, వైస్ ప్రెసిడెంట్ అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి నివాళి

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతిపిత మహాత్మాగాంధీ సమాధిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



సందర్శించి ఘన నివాళ్ళు అర్పించారు. ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న మండలి బుద్ధప్రసాద్ న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో ఉన్న మహాత్మాగాంధీ సమాధిని సందర్శించి నివాళ్ళు అర్పించారు. తన శాంతియుత పోరాటంతో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ అనుసరించిన సత్యం, అహింస విధానాలు ప్రపంచానికి మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు.

కొండలమ్మ దర్శనానికి వేలాదిగా భక్తులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామములోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 22,000 మంది భక్తులు దర్శించుకొని, శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనియున్నరని ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా శ్రీ అమ్మవారి దర్శనం చేసుకొనుటకు కానూరి సురేష్ బాబు ఏర్పాట్లను పరిశీలించినారు.

'మొవ్వ'ను హరిత మండలంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-కూచిపూడి : స్వచ్ఛతాహిసేవ-2024 ద్వారా గ్రామాలలో మొక్కలను నాటి అది పెరిగేందుకు చర్యలు చేపట్టి పర్యావరణ పరిరక్షణ హరిత గ్రామాలుగా మొవ్వ మండలాన్ని తీర్చిదిద్దాలని ఎండిఓ జి సుధా ప్రవీణ్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ రెండవ తారీకు వరకు గ్రామాలలో జరిగే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా పెద్ద ముత్తేవి పంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలతోపాటుప్రజల భాగస్వామ్యాన్ని కూడా తీసుకొనిమొక్కల పరిరక్షణ కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొంటూ గ్రామానికి మంజూరైన 50 కి పైగామొక్కలను నాటించివాటిని సంరక్షించి అభివృద్ధి చేసే బాధ్యత పంచాయతీలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పలపాటి నాగ లక్ష్మి ప్రసన్న, మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, ప్రత్యేక అధికారి విజయ వర్ధన్, పంచాయతీ కార్యదర్శి సందీప్ రెడ్డి వీఆర్వో దళపతిరావు రాజు, ఏఎన్ఎంగ్రామస్తులు పాల్గొన్నారు. అలాగే వేములమడ పంచాయతీ పరిధిలో సర్పంచ్ వేములమడ సీతారామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూల్చిన డివైడర్ కథ తేలేనా...?

-కూల్చిన స్థలంలో వెలసిన దుకాణాలు
-పునర్నిర్మాణం కోసం సంతకాల సేకరణ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రహదారి ఆక్రమణకు గురై ఇరుగ్గా మారటంతో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను పగులగొట్టారు. ఇదేం విడ్డూరమని ఆశ్చర్యపడేలోగా, కూల్చిన డివైడర్ స్థలాన్ని సైతం ఆక్రమణదారులు సొంతం చేసుకున్నారు. ఇంత జరుగుతున్నా...అధికారులు క్షేత్ర స్థాయిలో కన్నెత్తి చూడకపోవటం పట్ల గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. కూలిన డివైడర్ ప్రాంతంలో కొందరు యువకులు పునర్నిర్మాణం కోసం రూపొందించిన అర్జీలపై సంతకాలు సేకరించారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే...స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి రెడ్డిగూడెం, మైలవరం మీదుగా విజయవాడ వెళ్లే ప్రధాన రహదారిని కొన్ని

సంతకాల సేకరణ చేస్తున్న గ్రామస్తులు

సంవత్సరాల క్రితం అధికారులు అభివృద్ధి చేశారు. రాకపోకలకు ఆటంకం లేకుండా డివైడర్‌ను ఏర్పాటు చేశారు. కాలక్రమంలో రహదారికి ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవటంతో ఇరుగ్గా మారింది. ఇరుకైన రహదారిలో వాహనాలు వెళ్లేందుకు డివైడర్ అడ్డుగా ఉందంటూ కొందరు కూల్చివేశారు. ఈ ఘటనపై స్థానికంగా ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు, ప్రజలు నిరసనలు వ్యక్తం చేయగా, విచారణ చేస్తామంటూ అధికారులు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయి విచారణ దిశగా కనీసం కన్నెత్తి చూడకపోగా, కూల్చివేసిన డివైడర్‌పై సైతం కొందరు ఆక్రమణదారులు చిరు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ విషయమై సదరు దుకాణదారులను కొందరు ప్రజలు ప్రశ్నించే యత్నం చేయగా, తాము ఆక్రమించలేదని, కొందరు బడా వ్యక్తులు ఆక్రమించి, పేదలమైన తమకు రూ.వేల రూపాయలకు అద్దెకు ఇస్తే, జీవనం సాగిస్తున్నామని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు రంగంలోకి దిగి చర్యలు తీసుకోకుంటే, విస్సన్నపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆప్రాంత ఆక్రమణదారులు రహదారులు ఆక్రమించి, రహదారి మధ్యలో ఉన్న డివైడర్లను తొలగించే ప్రయత్నాలు జరిగే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

గిరిజన తండాల్లో రూ.5 కోట్లతో సీసీ రోడ్లు

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఉపాధి హామీ పథకంతో నియోజకవర్గంలోని 4 మండలాలకు రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు అయ్యాయని నిధులతో మండలంలో ముందుగా గిరిజన తండాల్లో సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఏ కొండూరులో స్వచ్ఛ హి సేవ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన గ్రామంలోని డ్రైనేజీని పరిశీలించి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గిరిజన తండాల్లో రోడ్లు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తండావాసుల సమస్యలను తీర్చ డానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వినియోగించినట్లు తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాల కళాశాల సందర్శించి బాలికలకు అందుతున్న వసతులపై బాలికలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శ్రీకృష్ణ పరమాత్మ సచివాలయ కార్యదర్శి మాణిక్యాలరావు. కేజీ బివి విద్యాలయ ప్రిన్సిపల్ షేక్ మీరున్నీస..డిజిటల్ అసిస్టెంట్ బి శిరీష వెల్ఫేర్ అసిస్టెంట్ సంధ్య మహిళా కానిస్టేబుల్ అసిస్టెంట్ కుమారి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి వి మునియా సర్పంచ్ వేంపాటి రజిని ఎస్ నరసింహారావు పి చైతన్య జనసేన నాయకులు విజయ్ నరసింహారావు పాల్గొన్నారు.

తిరుపతి లడ్డు విషయంలో అరాచకాలు

విశాలాంధ్ర-నందిగామ: తిరుమల వెంకటేశ్వర స్వామి గుళ్ళో జరిగిన లడ్డు ప్రసాద అపచారం పట్ల గత ప్రభుత్వ సమయంలో హిందూ దేవాలయాల పట్ల హిందూ ధర్మంతో జరిగిన అమానుష చర్యల కు బాధ్యులను శిక్షించాలని నెహ్రూ నగర్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ దేవాల య ప్రాంగణ ఎదురుగా మౌన నిర సన తెలిపింది. దేవాలయాల ఆస్తులు పక్క మతాలకు పంచడం ప్రభుత్వ వినియోగాలకు వాడుకోవటం కనీస బాధ్యత లేకుండా చేసిన పనుల పట్ల ఎంతో సహనం తో ఓపికతో ఉండే హిందూ దేవుళ్ళు కూడా క్షమించ రానంత నేరం చేసిన ప్రభుత్వంలో ఉన్నటువంటి వారిని శిక్షించాడని కాబట్టే హిందూ దేవుడి దేవతల పట్ల అవమానకరంగా ప్రవర్తించే వ్యక్తులు తెలుసుకోవాలని రథాలు తగలబెట్ట డం దేవుడు ఆస్తులు కొల్లగొట్టడం లాంటి సంఘటనల ద్వారా హిందూ దేవుళ్ళని అవమానిస్తూ ఇతర మతాలకు కొమ్ముగాసేటువంటి వాళ్ళకి భగవంతుడు బుద్ధి చెప్పాడని కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ నకరికంటి విశ్వేశ్వర రావు కార్యదర్శి పులిపాటి వాసు, కోశాధికారి గద్దె మధు, కేదార్నాథ్ శర్మ, కొల్లూరు వెంకటేశ్వరరావు, కొంగర దుర్గాప్రసాద్, వెంకట్ నారాయణ, రాటకొండ రాధాకృష్ణ, చలువాది శీను, తదితరులు పాల్గొన్నారు.

అరాచకానికి ఆది.. అంతం జగనే...

విశాలాంధ్ర-నందిగామ: చంద్రబాబు తో చేతల ముఖ్యమంత్రి అని, ఇది వందరోజుల పాలనలో నిరూపణ అయింది.ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం 11వ డివిజన్ పరిధిలో "ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలు గా వ్యవహరించి నందిగామ ను నాశనం చేశారన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల ను సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో చేసుకుందామని స్పష్టం చేశారు.

అన్నదానంకు రూ.10,116 వేల విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదాన పథకంకు గుంటూరు నగరం నేత నగర్ వాస్తవ్యులు తురిమెళ్ళ కన్నా అన్నపూర్ణ క్యాటరింగ్ సెంటర్ వారు శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన ప్రసాదానికి రూ.10,116 వేలు ఆలయ ఇన్‌స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్‌కు ఆదివారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వాదం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదములు అందజేశారు.

వరద బాధితులకు వంట పాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు నియోజకవర్గం విద్యా కుటుంబం సమీకరించిన రూ. 29, 78185తో నియోజకవర్గంలో 2600 వరద బాధిత కుటుం బాలకు వితరణలో భాగంగా ఆదివారం పులిగడ్డ పల్లిపాలెం,రేగుల్లంక, అవనిగడ్డ శివారు వసుమట్ల ప్రాంతాల్లోని 640 కుటుంబాలకు ఎం.పి.పి తుంగల సుమతీ, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎం.పి.టి.సి సభ్యులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు ల చేతుల మీదుగా వరద బాధితులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అన్నపరెడ్డి పిచ్చయ్య అధ్యక్షత వహించగా డెమొక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జివిఎస్ పెరుమాళ్ళు, ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి సాంబశివరావు, ఎంఈఓలు టివిఎస్ రామదాసు, ఎ రామారావు, వి శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టిడిపి జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎం దుష్ప్రచారం మానుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేస్తున్న దుష్ప్రచారం ప్రచారం మానుకోవాలని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. కూటమి 100 రోజుల పాలన సందర్భంగా చంద్రబాబు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా కూటమి నేతలు వ్యాఖ్యలు ఉన్నాయని, కలియుగ దైవం అయిన వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం రాజకీయాలు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తీర ప్రాంత గ్రామాల్లో సాగు భూములకు సాగు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ముందు రైతు సమస్యలు పరిష్కరించాలని అధికార పార్టీ నాయకులకు కడవకొల్లు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయ గోపాల్, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపునకు విశేష స్పందన

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజలు పడుతున్న ఇబ్బందులను కొంత మేర అయినా తీర్చేందుకు గుడివాడలో పనిచేస్తున్న 30మంది ప్రముఖ వైద్యుల కలసి ఇప్పటి వరకు గుడివాడ ఐఎంఏ అసోసియేషన్ చరిత్ర లో జరగని విధంగా ఒకే రోజున 3 చోట్ల మెగా మెడికల్ క్యాంపు గొప్ప విషయమని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాలడుగు వెంకట్రావ్, పిన్నమనేని శివరామకృష్ణప్రసాద్‌లు అన్నారు. ఆదివారం నందివాడ మండలంలో రామపురం, రుద్రపాక, పుట్టగుంటలో మెగా మెడికల్ క్యాంపును గుడివాడ ఐఎంఏ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షా, కార్యదర్శులు పాలడుగు, పిన్నమనేనిలు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు అసోసియేషన్ వైద్యులు చర్మవ్యాధులు, షుగర్, ముక్కు, చెవి,గొంతు, కండరాలు, ఎముకలు, పళ్ల తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేశామన్నారు. ఈ వైద్యశిబిరాలలో వైద్యులు మాగంటి శ్రీనివాస్, భవాని శంకర్, పొట్లూరి వంశీ, ఉండవల్లి సురేష్, పునుకొల్లు శ్రీనివాస్, కేశవరావు, వసుంధర, రత్నకుమారి, అనురాధ, రోహిణి, అజయ్‌రాజు, ఉషశ్రీ, శరవాణి, సత్యదివ్య, తదితర వైద్యులు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, పిన్నమనేని వీరయ్యచౌదరి, రామపురం సర్పంచ్ కాకరాల సుభాష్‌చంద్రబోసు(సురేష్) టిడిపి నాయకులు యలమంచిలి సతీష్, వైద్య సిబ్బంది, గ్రామస్థులు, పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ఇవాంజలిస్ట్ నల్లమోతు విజయరావు 500 మంది నిరుపేదలకు బియ్యం దుస్తులు నగదు పంపిణీ చేశారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-పెడన: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.ఆదివారం పెడన పట్టణంలో మార్కెట్ యార్డు లో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా



బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ అరాచక పాలన, పనితీరు ఏ విధంగా వుందో అందరూ గ్రహించి, ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వం గా ప్రజా తీర్పు ఇచ్చారని అన్నారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో త్వరలోనే జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం సమన్వయకర్త పంచకర్ల సురేష్, మాజీ వైస్ చైర్మన్‌లు పూలబాబు,హన్ను, యక్కల శ్యామలయ్య, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆలయంలో భక్తుల ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని పుణ్య క్షేత్రమైన సాగర మాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాల సాగర్ ఆధ్వర్యంలో దివ్యబలి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన తేరు ప్రదక్షిణలో భక్తులు భారీగా పాల్గొన్నారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు ఆలయానికి తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి.

డీసీసీ అధ్యక్షులు విజయ్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ(డీసీసీ) అధ్యక్షులుగా చిలక విజయ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత గుంటూరు నగరంలోని లాడ్జిసెంటర్ కూడలి వద్ద ఉన్నా అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి అక్కడ నుంచి ఏఐసీసీ సెక్రటరీ ఉష, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరావు, ఏపీసీసీ ఉపాధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, ఏపీసీసీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్ వలి, ఏపీసీసీ జనరల్ సెక్రటరీ పాల్ విజయ్ కుమార్, ఏపీసీసీ జనరల్ సెక్రటరీ మదన్ మోహన్ రెడ్డి, తాడికొండ వెంకటేశ్వర్లు, డాక్టర్ చెందు సాంబశివుడు, రాచకొండ జాన్ బాబు, సుశీల రాజా, అంబటి రత్తయ్య, బిళ్ళా సునీల్, బొట్ల బ్రాహ్మయ్య, షేక్ ఇంతియాజ్, తోడేటి సందీప్, పాలపాటి అనిల్, యన్నం సుధీర్ బాబు, జాబిలుల్లా, షేక్ ముస్కా, షేక్ గౌస్య, కట్ట జవహర్ బాబు, బన్ని, కొమ్మినేని సురేష్, దార రామకృష్ణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఊరేగింపుతో వచ్చి జిల్లా అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

విష జ్వరంతో బాలుడి మృతి

విశాలాంధ్ర-మంగళగిరి : విష జ్వరంతో ఐదు సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన ఆదివారం మంగళగిరి పట్టణంలోని పాత మంగళగిరి వరహాల పేటలో జరిగింది. ఉట్ల లోహిత విష జ్వరంతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కూలీలను మోసం చేసిన నందిగం సురేశ్: సాంబయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : మూడు రాజధానుల ఉద్యమంలో పాల్గొన్న కూలీలకు డబ్బులు ఇవ్వలేదంటూ మాదిగ ఆర్థికాభివృద్ధి చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బేతపూడి సాంబయ్య ఆరోపణలు చేశారు. రాజధాని ప్రాంతమైన తుళ్లూరులో మాజీ వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ రాజ్యాంగం అమలైందన్నారు. రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటైతే అన్ని ప్రాంతాల్లో పరిపాలన వికేంద్రీకరణ జరిగి అర్థిక అభివృద్ధి జరుగుతుందని నమ్మి మాదిగ ఆర్థికాభివృద్ధి చైతన్య సమితి ఆధ్వర్యంలో సుమారు 1200 రోజులు పాటు ఉద్యమం చేశామని సాంబయ్య పేర్కొన్నారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రాజధానుల ఉద్యమంలో పాల్గొన్న వృద్ధులు, మహిళ దళిత కూలీలకు నందిగం సురేశ్ డబ్బులు ఇవ్వలేదంటూ ఆరోపించారు. ఎన్నో ఇబ్బందులుపడుతూ ఉద్యమంలో పాల్గొన్న వారు పలు మార్లు సురేశ్‌ను అడిగిన అర్ధరాత్రి 12 గంటల వరకు తన ఇంటి వద్ద ఉంచుకొని డబ్బులు ఇవ్వకుండా వెళ్లిపొమ్మని పంపించేశారన్నారు. సుమారు రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు కూలీలకు ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు. అధికార దుర్వినియోగం చేస్తూ ఉద్యమంలో పాల్గొన్న కూలీలపై కూడా దౌర్జన్యాలు చేశారని ఆయన ఆరోపించారు. మాదిగలకు ప్రతినిధిగా ఉంటారని ఉద్దేశంతో మాజీ సీఎం జగన్ నందిగం సురేశ్‌కి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వాస్తవానికి ఏ మాత్రం ఉపయోగపడలేదన్నారు. అంతేకాక మాదిగలపైనే దాడులకు పాల్పడ్డారని ఆయన అన్నారు.

పొగాకు బోర్డు పెన్షనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పొగాకు బోర్డు పెన్షనర్స్ అసోసియేషన్ 7వ సర్వసభ్య సమావేశం గుంటూరులోని పొగాకు బోర్డు రైతు భవన్‌లో ఆదివారం జరిగింది. అసోసియేషన్ ప్రెసిడెంట్ బిఎన్ మిత్ర సమావేశానికి అధ్యక్షత వహించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు యు.వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పొగాకు బోర్డులో దీర్ఘకాలం సేవలు అందించిన కర్ణాటక, ఆంధ్రాలో ఉన్న రిటైర్డ్ పొగాకు బోర్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. హాజరైన మెంబర్లు ప్రతి సంవత్సరం లైవ్ సర్టిఫికెట్ పద్ధతి కాకుండా డిజిటలైజేషన్ ద్వారా సరళ పద్ధతిలో పెన్షన్లు పొందేలా కృషి చేయాలని కోరారు. 75 సంవత్సరాలు వయసు నిండిన ఇద్దరు సీనియర్ పెన్షనర్లు నన్నపనేని అమర్నాథ్‌ను, ఏపీ వీవీ స్థాపకను, అసోసియేషన్ వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు పొగాకు రైతులకు చేసిన సేవలను కొనియాడారు. ఏపీ వివి స్థాపక్, సీనియర్ పెన్షనర్లు, ఇతర సభ్యులు మాట్లాడుతూ పొగాకు బోర్డు స్థాపన కోసం.. వేలం విధానం రావడానికి కృషి చేసిన కొత్త రఘు రామయ్య, బీవీ శివయ్య, ఎంసీ మహాపాత్ర, ఇతర రైతు నాయకుల కృషిని గుర్తు చేసుకున్నారు.

జమిలీ ఎన్నికల ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదు: వక్తలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బహుళ సంస్కృతులతో, అన్నింటా అపార వైవిధ్యమున్న ఈ సువిశాల భారతదేశంపై ఒకే ఎన్నిక విధానాన్ని రుద్దేందుకు ఒకే దేశం-ఒకే ఎన్నిక ప్రతిపాదన అని, ఇది ఆచరణ సాధ్యం కాదని వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'జమిలీ ఎన్నికలపై విస్తృత చర్చ అవసరం' అనే అంశంపై ఆదివారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి కోవింద్ కమిటీ సిఫార్సులు మన ఎన్నికల చరిత్ర గమనంలోకి తీసుకోలేదన్నారు. అత్యధిక ప్రజల ఆలోచనలకు అవి విరుద్ధంగా ఉన్నాయని, అసలు ఫెడరల్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య భావనకు విరుద్ధమైన ప్రతిపాదనను కోవింద్ కమిటీ అధ్యయనం చేసిందన్నారు. కోవింద్ కమిటీ నివేదిక కొందరికి మాత్రమే అర్థమయ్యే బీజ గణిత సూత్రాలు, అతిగా సరళీకరించిన కూడా న్యాయ సూత్రీకరణలు కలగూర గంపగా ఉందన్నారు. న్యాయవాది అవధానుల హరి మాట్లాడుతూ జమిలి ఎన్నికల ప్రతిపాదనపై దేశ వ్యాప్తంగా విస్తృత చర్చ అనివార్యమన్నారు. ఈ ముసాయిదా బిల్లును ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సమాయత్తమవుతుందని పేర్కొన్నారు. అయినా అంత సులభంగా దీనిని అమలు జరపడం సాధ్యం కాదన్నారు. ఈ చర్చా గోష్టిలో కొండా శివరామిరెడ్డి, అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి, విద్యావేత్త ఇ.చంద్రయ్య, ఆర్.వి సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

'గిడుగు' ఆశయాల జాడ.. గురజాడ

విశాలాంధ్ర- తెనాలి : సరళమైన తెలుగు భాష వికాసానికి పాటుపడిన గిడుగు రామ్మూర్తి ఆశయాల జాడ గురజాడ అప్పారావు అని నేటి తరం విద్యార్థినీ విద్యార్థులకు గురజాడ అప్పారావు ఆదర్శప్రాయులని సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సమస్త సభ్యులు గురజాడ అప్పారావు చిత్రపటం చెంత పువ్వునుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ నవయుగ కవి వైతాళికుడు గురజాడ అప్పారావు సంఘ సంస్కర్తగా సమాజంలోని దురాచారాలను రూపుమాపేందుకు రూపొందించిన కన్యాశుల్కం నాటకం ఇప్పటికీ ప్రజల హృదయాలలో నిలిచిపోయిందన్నారు. దేశభక్తిని చాటే విధంగా ఆయన రూపొందించిన గేయాలు స్ఫూర్తిదాయకమన్నారు. సంస్థ సభ్యులు హకీంజాని మాట్లాడుతూ, గురజాడ అప్పారావు రచనల ప్రాచుర్యాన్ని వివరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బి.సుధాకర్, బొల్లిముంత కృష్ణ, అవధానుల సత్యదేవ్, దేసు సురేష్‌బాబు, రత్నాకర్, బి.ప్రశాంత్, కాకుమాను కిరణ్, ఉమాశంకర్, బొమ్ము రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురజాడకు నివాళి

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : అభ్యుదయ కవితా పితామహుడుగా బిరుదుగాంచిన గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డీపీఎం లక్ష్మీకుమారి, జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో పూర్ణ చంద్రరావు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీ స్టేట్ పికిల్ బాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పికిల్ బాల్ ఆట ఆడటం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు ఫిట్నెస్ పెరుగుతుందని మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ పి.అంకమ్మ చౌదరి అన్నారు. ఏపీ పికిల్ బాల్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గుంటూరు జేకేసీ కళాశాల రోడ్డులోని హనుమయ్య నగర్‌లోని వీవీవీ హెల్త్ హబ్‌లో ప్రథమ ఏపీ పికిల్ బాల్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అంకమ్మ చౌదరి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఈ క్రీడ బాగా ప్రాచుర్యం చెందిందని, ఇండియాలో కూడా ఇప్పుడిప్పుడే ఈ ఆట ప్రాచుర్యం చెందుతుందన్నారు. షటిల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్‌కి అనుబంధంగా ఉంటుందని, వయసు మళ్లిన వారు కూడా ఆడుకోవడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీవీవీ హెల్త్ హబ్ డైరెక్టర్ టి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ పికిల్ బాల్ క్రీడ, వయసు తారతమ్యాలు లేకుండా ఆడే క్రీడ అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆడుకోవచ్చని తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. వీవీవీ హెల్త్ హబ్‌లో గుంటూరులో ప్రప్రథమంగా పికిల్ బాల్ కోర్ట్ నిర్మాణం చేశామని, ఈ సదుపాయాలను క్రీడాకారులు ఉపయోగించుకోవాలని కోరారు. ఏపీ పికిల్ బాల్ సంఘం కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ క్రీడాభివృద్ధి కోసం మరిన్ని ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, గుంటూరులో ప్రప్రథమంగా రాష్ట్ర స్థాయి పోటీ నిర్వహించడం ఆనందదాయకమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఈ కోర్టులు నిర్మాణం చెందేలాగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అండర్-14, ఓపెన్-35 ప్లస్, 50 ప్లస్ పురుషులు మహిళల విభాగంలో సింగిల్, డబల్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత ముఖ్య అతిథి డాక్టర్ అంకమ్మ చౌదరి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మయ్య మాస్టారు, టెన్నిస్ కోచ్ జీవీఎస్ ప్రసాద్, ఆనంద్ కుమార్, నాగరాజు, సుష్మ, స్వప్న, భరత్, వలి, తదితరులు పాల్గొన్నారు.

రబీకి రైతన్న సిద్ధం

విశాలాంధ్ర-తాడికొండ : ఈ ఏడాది రబీ సీజన్లో వివిధ రకాల పంటలను సాగు చేసేందుకు రైతన్న సిద్ధపడుతున్నాడు. రబీ సీజన్‌లో ప్రధానంగా జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, శనగలు, పొగాకు పంటలను సాగు చేస్తారు. విత్తనాల సేకరణలో నిమగ్నమయ్యాడు. నాణ్యమైన అధిక దిగుబడినిచ్చే విత్తనాలను కొనుగోలు చేస్తున్నాడు. ఇప్పటికే అక్కడక్కడ మినుము, పెసర పంటలను వేశారు. రబీ సీజన్‌కు రైతన్న సిద్ధమయ్యాడు.

శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం, గోడవర్రు గ్రామం, చేబ్రోలు (మం), గుంటూరు జిల్లా

టెండరు ప్రకటన

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, గోడవర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానమునకు చెందిన పనికి గాను రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ది.23-09-2024 నుండి ది.29-09-2024 వరకు టెండరు షెడ్యూల్స్ కొరకు ధరఖాస్తులు స్వీకరించబడును. టెండరు షెడ్యూల్స్ కొరకు ది.30-09-2024 నుండి ది.05-10-2024 వరకు మా కార్యాలయము నందు సంప్రదించవలెను. టెండరు దరఖాస్తుతో పాటు టెండరు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ గాని, నగదు చెల్లించిన రశీదుగాని జతపరచవలెను. పూర్తిచేసిన టెండర్లు ది.07-10-2024న ఉ॥గం॥12-00ల లోపు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం గం॥4-00లకు మాకార్యాలయము నందు కార్యనిర్వాహణాధికారి గారిచే సీలువేసిన టెండర్లు తెరవబడును. ఇతర వివరముల కొరకు మా కార్యాలయము పనిదినములలో సంప్రదించవచ్చును.

వ.నెం.	పనివివరము	అంచనా విలువ రూ.	టెండరు ధరావత్తు	టెండరు షెడ్యూలుఖరీదు	పనిపూర్తి చేయు కాలము
1	సిమెంటు విగ్రహాలు ఏర్పాటు చేయుట	2,00,000/-	2,000/-	300/-	1 నెల

స్థలము : గోడవర్రు
తేది : 21-09-2024.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సినియర్ డివిజన్) వారి కోర్టులో

IP No: 35/2024

Between

పల్లపు శ్రీనివాసరావు ... పిటిషనర్

Vs.

పల్లపు సుబ్బులు మరియు వగైరాలు ... రెస్పాండెంట్

టూ :-

1. పల్లపు సుబ్బులు W/o లేటు వెంకటేశ్వర్లు R/o బృందావని అపార్ట్మెంట్ ఎదురు, బి.ఎస్. నగర్, 15వ లైను, గుంటూరు టౌన్ మరియు గుంటూరు (జిల్లా)
2. జడవల్లి అంకమ్మరావు @ చేపల అంకమ్మరావు R/o చేబ్రోలు (గ్రామము & మండలం), గుంటూరు (జిల్లా)
3. పసుపులేటి బుజ్జి @ ఫ్రూట్స్ బుజ్జి, R/o కారంపూడి రోడ్డు, రేల్వేబ్రిడ్జి వద్ద, దాచేపల్లి (పట్టణం & మండలం) పల్నాడు జిల్లా.
4. మాచిన లక్ష్మి R/o బృందావని అపార్ట్మెంట్ ఎదురు, బి.ఎస్. నగర్, 15వ లైను, గుంటూరు టౌన్ మరియు గుంటూరు (జిల్లా)

పై నెంబరు పిటిషన్‌లో మీకు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు పంపించవలసినదిగా పై కోర్టు వారు ఆర్డర్ వేస్తూ ది. 04-10-2024 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల సదరు పిటిషన్‌ను మీ పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

వాయిదా ది. 04-10-2024

బత్తుల దాసు
పిటిషనర్ తరపు న్యాయవాది
పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా, సెల్ నెం. 9290527827

నిస్వార్థ పాలన చంద్రబాబుకే సాధ్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల: నిస్వార్థ పాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి కంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మండలంలోని జమ్మలమడకలో ఆదివారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎమ్మెల్యే జె.బి.ఆర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలనలో జరగాల్సిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధిని సాధించిందన్నారు. వృద్ధులకు పెన్షన్లు పంపిణీ, డీఎస్సీ ని నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి, ఇసుక ఫ్రీ ఒంటి సమస్యలను అధిగమించామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు, యనమల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, విద్యాధరణి మురళి, కమ్మం పాటి అనిల్ కుమార్, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన భక్త బృందం పాదయాత్ర

విశాలాంధ్ర-వినుకొండ: అతి పురాతనమైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన భక్త బృందం ఆలయ నిత్య అన్నదాన ప్రధాన సేవకులు జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో ఆదివారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వర్షాలు విస్తారంగా కురవాలని శ్రీశైలం సాగరు డ్యాములు నీళ్లతో నిండాలని, రైతులకు కాలువల ద్వారా పంటలకు నీళ్ల రావాలని సంకల్పం చేయడం జరిగింది. ఆ సంకల్పం నెరవేరిన శుభ సందర్భంగా ఆదివారం వినుకొండ నుండి శ్రీశైలం వరకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని ఆలయ గౌరవ సేవకులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాజుల మాల్యాద్రి, బద్దిక నరసింహా రావు, వెంకటేశ్వర్లు, అనుముల రామకృష్ణ, సరోజనమ్మ, కృష్ణవేణి, 21 మంది భక్త బృందం పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని లింగాపురం ఎస్సీ కాలనీలో ఆదివారం రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కారం మార్గం వైపు తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ సర్పంచి, ఉపసర్పంచి, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మీట్ డిశంబర్ 14, 15 తేదీల్లో గుంటూరులో జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షులు షేక్.లాల్ వజీర్ పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడిఎం నందు 14 జిల్లాల నుంచి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సెక్రటరీలు, రాష్ట్ర బాడీ సభ్యులతో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సమావేశం గుంటూరులోనే జరుపుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం లాల్ వజీర్ మాట్లాడుతూ కొత్త జిల్లాలో కూడా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. డిసెంబర్ 14, 15 తేదీలలో గెలిచిన వారిని నేషనల్ మీట్‌కు పంపబడతారన్నారు. ఈసారి నేషనల్ మీట్ 2025, జనవరి 31వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు కేరళలో జరుగుతాయని పేర్కొన్నారు. సెక్రటరీ శ్రీలక్ష్మి, మద్దిలేటి రెడ్డి, షేక్ నజీర్, బాపట్ల. ప్రభుదాస్, ఫ్లోరా, డాక్టర్, సీతారావయ్య, అడపా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలోను సంక్షేమం అమలు

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన సుపరిపాలన అందిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని అందుకు 100 రోజుల్లో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే నిదర్శనమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 11,12వ వార్డుల్లో వినుకొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై వార్డులను సందర్శించి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒక్కసారిగా 4000, దివ్యాంగులకు 6000 పెంచడమే కాక, మొదటి నెలలో ఒక్కొక్కరికి 7000 రూపాయలు చొప్పున అందించడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్రని ఆయన పేర్కొన్నారు. 1674 కోట్లు ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి ఆదుకున్నారని, నిధులు అందించి పంచాయతీలకు ప్రాణం పోసారన్నారు. ఉద్యోగస్తులకు ఒకటో తేదీన జీతాలు అందించడం, పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం రూ.5 ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లు పునః ప్రారంభించారని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం చేస్తుందని ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయిన ప్రాణ నష్టం లేకుండా చంద్ర బాబు 10 రోజు ల పాటు బస్సులో ఉండి నిద్రా హారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడాలని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందని, అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి రోజు నుండి కొత్త పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రతను కల్పించారన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీని

వినుకొండను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

త్వరలో కూటమి ప్రభుత్వం చేపడుతుందని వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారు కాబట్టే నేడు రాష్ట్ర ప్రజలంతా 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రశంసిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వినుకొండను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఘాట్ రోడ్డు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం, టిటిడి కళ్యాణ మండపానికి ప్రభుత్వం నిధులు కేటాయించిందని త్వరలో ఆ పనులు పూర్తి చేస్తామన్నారు.

ఎన్ఎస్పి స్థలంలో జాషువా లైబ్రరీ, స్టేడి యం, ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్, పార్క్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దన్నారు. వినుకొండ పట్టణానికి శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించడమే తన ధ్యేయమన్నారు. డ్రైనేజీ, వీధిలైట్లు, లో వోల్టేజీ తదితర ప్రజల మౌలికవస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిస్సంకర రావు శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పీవీ సురేష్ బాబు,గంధం కోటేశ్వరరావు, ఆయుబ్ ఖాన్, షమీం ఖాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

విశాలాంధ్ర-శావల్యాపురం: పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా రాష్ట్రంలో వైసీపీ పాలనతో గాడి తప్పిన అభివృద్ధిని ముఖ్యమంత్రి చంద్రబాబు 100రోజులలోనే పరుగులు పెట్టిస్తున్నారని రాష్ట్ర టీడీపీ బిసి అదికార ప్రతినిధి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వందరోజులైన సందర్భంగా మండలంలోని బొందిలపాలెం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ తిరిగి వంద రోజుల్లో సాధించిన ప్రగతి విజయాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేసి, గోడలు, ఇంటి తలుపులకు స్టిక్కర్లు అంటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే జివి ఆంజనేయులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని తెలిపారు. టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పొనుగోటి వెంకటరామయ్య, నాయకులు సోమేపల్లి వెంకట్రావు, చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, గరిమిడి శ్రీనివాసరావు, ముంద్రు ఆంజనేయులు, కృష్ణా బాయి, బాలాజీ సింగ్, అంకారావు పాల్గొన్నారు.

రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి

విశాలాంధ్ర-అమరావతి : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. సుమారు రూ.15 నుంచి రూ.20 వేలు ఎకరానికి పెట్టుబడి పెట్టిన రైతులు పంట మునిగి తీవ్రంగా నష్టపోయారని, వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా అమలు చేసి వారికి అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 1,22,900 ఎకరాలు సాగు భూమి ఉండగా అందులో 61,300 ఎకరాల్లో పత్తి, సుమారు 25 వేల ఎకరాల్లో వరి, కంది, మినుమ, పెసర, పసుపు తదితర పంటలు వేశారని, ఈ నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపుకు గురై సుమారు 25 వేల నుంచి 40 వేల ఎకరాల వరకు పంటలు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఎన్యుమరేషన్‌లో పలు ఆంక్షలు విధించి కేవలం 5 ఎకరాలకే పంట నష్టం వాటిలినట్టుగా అంచనాలు వేశారని, దీనివల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. నీట మునిగిన ప్రతి ఎకరాకు పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అచ్చంపేట మండలంలో కేవలం 488 ఎకరాలు, బెల్లంకొండ మండలంలో 77 ఎకరాలు, క్రోసూరు మండలంలో 319 ఎకరాలు నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, పునఃపరిశీలన చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా 100 రోజుల పరిపాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం 2వ వార్డు నందు "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విధ్వంసం తప్ప నిర్మాణం తెలియని గత 5 ఏళ్ళ జగన్ రెడ్డి పాలనలో, అటు రాజధాని, ఇటు పోలవరం, రెండు రివర్స్ అయ్యాయన్నారు. పనులు ముందుకు వెళ్ళాల్సింది పోయి, రివర్స్‌లో దిగజారాయన్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్ట్ పనులు లైన్‌లో పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు రాజధానిపై ఫోకస్ పెట్టారన్నారు. గత 5 ఏళ్ళలో రాజధాని ప్రాంతంలో ఏ పనులు చేయకపోవటంతో, రాజధాని ప్రాంతం మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయిందన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్లను అర్హతను బట్టి ఇవ్వకుండా రాజకీయంగా చూసి ఇచ్చారన్నారు. ఇప్పుడు అలా ఉండదు. అసలైన అర్హులకు పింఛన్ దక్కే విధంగా గ్రామసభలు పెట్టి న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత సమష్టి బాధ్యత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛత సమిష్టి బాధ్యత అని, ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్ వద్ద జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ ఎం.నవీన్, గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ పి.శ్రీనివాసులుతో కలసి సైక్లోథాన్(సైకిల్ ర్యాలీ)ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామాలలో సెప్టెంబర్ 17వ తేది నుంచి అక్టోబర్ 1వ తేది వరకు రోజుకు ఒక థీమ్‌తో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జీఎంసీ డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, సిటీ ప్లానర్ రాంబాబు, పర్యవేక్షక ఇంజనీర్ శ్యామ్‌సుందర్, ఎంహెచ్ఓలు మధుసూదన్, రామారావు, రాంబాబు, ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

గర్భిణిలకు సీమంతాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: పౌష్టికాహార మాసోత్స వంలో భాగంగా ఐసీడీ ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యం లో శనివారం రాత్రి భట్రుపాలెం గ్రామంలో గర్భిణిలకు సీమంతాలు నిర్వహించారు. కాట్రపాడు, భట్రుపాలెం, శంకరాపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం విదితమే. దీనిలో భాగంగానే గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి హాజరై గర్భిణిలను ఆశీర్వదించారు. అందరికీ పూలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

మెడికల్ షాపు ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల: వినియోగ దారులకు నాణ్యమైన మందు లను అందించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. పట్టణంలోని గడియారపు స్తంభం సెంటర్లో వస్తుపురి గోవిందు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ షాపును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే జె.బీ.ఆర్ మాట్లాడుతూ యువత స్వశక్తితో జీవించాలన్నారు. యువతను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కె.దుర్గారావు, కమ్మం పాటి అనిల్ కుమార్ వజ్రం నాయక్, కార్యకర్తలున్నారు.

ఆర్‌యూబీ లేక ప్రజల ఇబ్బందులు

విశాలాంధ్ర-శావల్యాపురం : గుంటూరు-నంద్యాల రైలు మార్గంలోని శావల్యా పురం రైల్వే స్టేషన్ సమీపం లోని 268-సీ గేటు వద్ద ఆర్యూబి లేక పోవడం వలన పలు గ్రామాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఒకేసారి నంద్యాల వైపు నుంచి రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, ఒక గూడ్స్ రైలు ఒకదాని వెంబడి ఒకటి నిమిషాల వ్యవధిలో గుంటూరు వైపు వెళ్లాయి. దీంతో రైల్వే అధికారులు ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు ఎటువంటి ఆటంకం ఉండకూడదనే ఉద్దేశంతో స్టేషన్లో గూడ్స్ రైలును 10 నిమిషాలకు పైగా ఆపారు. దీంతో గేటులోనే గూడ్స్ రైలు ఆగిపోవడంతో ఆసమయంలో వినుకొండ నుండి పలు గ్రామాలకు వెళ్తున్న ప్రజలు, కార్లు, కూలీ పనుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన కూలీల ఆటోలు, పశువులు, ప్రజలు గేటు వద్ద నానా ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికేనా ప్రజా ప్రతినిధులు చొరవ చూపి ఆర్యూబీ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాజ్యాంగానికి కేంద్రం తూట్లు

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గ మాల మహానాడు విస్తృతస్థాయి సమావేశంలో క్రోసూరు షాదీ ఖానాలో జరిగిన సమావేశానికి పెదకూరపాడు మాల మహానాడు ఇంచార్జ్ మాతంగి సుధాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్‌పాల్ హాజరై ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర పందుతుందని, దానిలో భాగమే గతంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నిర్వీర్యం, అలాగే నేడు ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమిలేయర్ ఈ విధానానికి బిజెపి స్వస్తిపలక పోతే రానున్న ఎన్నికల్లో బిజెపితో పాటు వర్గీకరణకు మద్దతు తెలిపే ఏ రాజకీయ పార్టీకైనా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గోదాబాల, ఏకుల రాజశేఖర్, మాణిక్య రావు, జెర్రిపోతుల చంద్ర, విస్తాల జయరావు, అక్షయ్, జాన్‌ప్రసాద్, ఆరే సుబ్బారావు, మాలె పద్మారావు, జడ కమల్, గంధం గంగయ్య, జర్రి పోతు బుచ్చయ్య, నటరాజ్, జమ్మి సాల్మన్, మాతంగి దయాకర్, జల్లి నరసింహారావు, పాగళ్ళ శ్రీను, ఏకుల కోటేశ్వరరావు బొల్లెద్దుల రవితేజ పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : మండలంలోని కంద్రిక గ్రామంలో బాబులు నాయక్ అనే రైతు తన పొలంలో ఉన్న బోరు మోటర్ వెయ్యటానికి వెళ్లి కరెంటు షాక్‌తో ప్రాణాలని అక్కడికక్కడే వదిలివేయడం జరిగిందని, వెంటనే బాధితుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని రూ.20 లక్షలు ఆర్థిక సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము విద్యుత్ శాఖ వినుకొండ ఏడీ, బొల్లాపల్లి మండలం తహశీల్దార్‌తో ఫోన్‌లో సమాచారం తెలియజేసి ప్రభుత్వపరంగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయాన్ని వచ్చే విధంగా చేయాలని వారిని కోరగా వారు స్పందించి మృతదేహానికి పోస్టుమార్టం చేయించి పై అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని వారు ఇరువురు స్పందించడం జరిగింది. రైతులు కూడా తమ పొలం పనుల మీద వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని రాము రైతులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకొని వారికి ప్రభుత్వపరంగా వచ్చే అన్ని రాయితీలు ఇప్పించాలని రాము ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్‌కు సన్మానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విధి నిర్వహణలో పట్టణ ప్రజల మన్ననలు, పారిశుధ్య కార్మికుల అభిమానాన్ని చూరగొన్న వ్యక్తి శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ అని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ చెప్పారు. చిలకలూరిపేట మున్సిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ షేక్ ఇస్మాయిల్ బదిలీపై వినుకొండ మున్సిపాలిటీకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆదివారం సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు, పారిశుధ్య కార్మికులు ఇస్మాయిల్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన ప్రజల మన్ననలు పొందుతూ సేవలం దించే అధికారులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అటువంటి వారిలో ఇస్మాయిల్ ఒకరని కొనియాడారు. పారిశుధ్య కార్మికుల సమస్యల విషయం లోనూ ఇస్మాయిల్ సానుకూలంగా స్పందించే వారిని, వారి సమస్యలను పరిష్కరిస్తూనే పట్టణ పారిశుధ్యంలో రాజీ లేకుండా విధులు నిర్వహించారని తెలిపారు. ఇస్మాయిల్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, కాని చిలకలూరిపేటలో పనిచేసిన కాలం మరిచిపోలేదని, ఎంతో మంది ఆప్తులను మిత్రులను సంపాదించుకున్నానన్నారు. తన పదవి కాలంలో తనకు అన్ని విధాలుగా సహకరించిన చిలకలూరిపేట పట్టణ ప్రజలకు, పట్టణ పారిశుధ్యాన్ని మెరుగు పరచటానికి తనతో కలిసి ప్రయాణించిన పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమరగిరి చెంచయ్య, పుటల అక్కులయ్య, కె బాలకోటి, యకసిరి ఆదినారాయణ, గంగాధర్, ఎ అంజయ్య, ఆవుల పోతురాజు, పి సురేష్, దేవసహాయం, నాగేశ్వరరావు, జయరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.56 వేలు పలికిన వినాయకుని లడ్డూ

విశాలాంధ్ర-దుర్గి : వినాయకుని చేతిలోని లడ్డూ ప్రసాదం రూ.56 వేలు పలికింది. వినాయక చవితి పండుగని పురస్కరించుకుని దుర్గిలో యాదవ్ యూత్ ఆధ్వర్యంలో భారీ గణనాథుని విగ్రహం ఏర్పాటు చేశారు. 15 రోజుల పాటు విఘ్నేశ్వరుడుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి ప్రత్యేక పూజ నిర్వహించగా పుణ్య దంపతులు పీటల మీద కుర్చున్నారు. వెనిగండ్ల లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులు 21 కేజీల లడ్డు బహూకరించారు. లడ్డూ ప్రసాదమునకు కమిటీ పాట నిర్వహించగా పలువురు పోటీ పడగా గై.శ్రీనివాసరావు రూ.56 వేలు అందరి కంటే హెచ్చుపాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. రూ.50ల నోట్ల దండను పాట పెట్టగా జక్కా బాజీబాబు రూ.20 వేలు పాట పాడి నోట్ల దండను దక్కించుకున్నాడు. లాటరీ వేసి నెంబర్లు వచ్చిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఐస్ గడ్డతో తయారు చేసిన శివలింగం భక్తులను ఆకట్టుకుంది. మేళతాళాల నడుమ ఊరేగింపుగా లడ్డూను గై.శ్రీనివాసరావు ఇంటికి చేర్చారు.

కోలాహలంగా వినాయకుని నిమజ్జనం: ప్రత్యేక మండపంలో ఉన్న వినాయకుని ఆదివారం ట్రాక్టర్‌పై అలంకరించారు. డీజేలు, డప్పువాయిద్యాలు, బాణాసంచా కాల్చుతూ గ్రామంలో పురవీధుల్లో యువకులు, మహిళలు గులామ్ చల్లుకుంటూ గణపతి బొప్పా మోరియా, జై గణేష్ మహారాజ్ అంటూ కేరింతలు చేస్తూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గణనాథుని ఊరేగింపు నిర్వహించారు. యాదవ్ యూత్ ఆధ్వర్యంలో అడిగోప్పల సమీపంలోని సాగర్ కుడి కాల్వలో గణనాథుని నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా జరిగింది. నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యే వరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అల్జీమర్స్ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే అనేక సమస్యలు: సురేష్‌కుమార్



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అల్జీమర్స్ వ్యాధిని గుర్తించి ప్రారంభ దశలోనే చికిత్స చేయించుకుంటే మంచిదని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, కాటూరి మెడికల్ కళాశాల మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ కె.సురేష్ కుమార్ అన్నారు. డాక్టర్లు తగు మందులతో పాటు జీవన విధానంలో మార్పులు కూడా చేయాలని సూచిస్తారని, ఆ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే రోగికి, కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు ఎదురౌతాయని తెలిపారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మతి మరుపుపై మానసిక ఒత్తిడి' అనే అంశంపై ఆదివారం ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వారిలో ఎక్కువగా మతిమరుపు సమస్య వస్తుందన్నారు. ఈ వ్యాధి రాకుండా నిరోధించలేమని, అయితే అది రావటానికి తోడ్పడే కారణాలను త్వరగా గుర్తిస్తే ఎక్కువగా పెరగకుండా చూడవచ్చన్నారు. వయస్సు పెరిగే కొద్ది మెదడులో వచ్చే మార్పులు, కొన్ని చెడు ప్రోటీన్లు మెదడులో చేరటంతో నరాలు క్రమంగా క్షీణించిపోవ టంతో ఈ అల్జీమర్స్ సమస్య ఎదురౌతుందని పేర్కొన్నారు. మాట్లాడిన విషయాలు మర్చిపోవటం..ఈ మధ్య జరిగిన విషయాలు మర్చిపోవటం..దేని మీద దృష్టిని నిలపకపోవటంతో ప్రారంభమయ్యే అల్జీమర్స్‌ను గుర్తించలేకపోతే దారిమర్చిపోవటం..ఎవరినీ గుర్తు పట్టకపోవటం..వ్యక్తిగత విషయాల్లో శ్రద్ధ చూపకపోవటం..చివరికి ఇంట్లో వాళ్ళను కూడా మర్చిపోతారన్నారు. ఈ వ్యాధి పట్ల ఇంట్లో వాళ్లు అప్రమత్తంగా ఉండాలని వెల్లడించారు. ఈ ఆరోగ్య సభలో కొండా శివరామిరెడ్డి, వీవీ రావ్, డాక్టర్ రవీంద్ర కుమార్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రఘురామకృష్ణంరాజుపై అధికారులు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ళమండలం ఏలూరు పాడు గ్రామంలో స్థానిక అంబేద్కర్ వాదులు ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఫ్లెక్సీని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు చింపివేయడం అంబేద్కర్ వాదుల మనోభావాలు దెబ్బతీయడమేనని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ అన్నారు. రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామంలోని అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచంలో ఏ దేశంలో లేని ఉత్తమ రాజ్యాంగాన్ని నిర్మించి దేశానికి అందించిన గొప్పవ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ప్రపంచంలో దేశాలన్నీ కొనియాడుతూ వారి దేశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను నెలకొల్పుతుంటే భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో రఘురామకృష్ణ రాజు లాంటి వ్యక్తులకు అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు తెలియకపోవడం సిగ్గు చేటని, తక్షణమే ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అంబేద్కర్ వాదులందరికీ బహిరంగ క్షమాపణలు చెప్పి చింపేసిన అంబేద్కర్ ఫ్లెక్సీ స్థానంలో మరో అంబేద్కర్ నూతన ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీహెచ్ పీయస్ నాయకులు ప్రకాశరావు, రామకృష్ణ, మహేష్, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

రన్నింగ్ విభాగంలో కారుమంచి వాసికి ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-శావల్యాపురం: పూణే నగరంలో ఈనెల 21, 22 తేదీల్లో జరిగిన లావాసా బ్యాక్యార్డ్ అల్ట్రా చాంపియన్ షిప్ లో శావల్యాపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన ఇండియన్ ఆర్మీ సైనికుడు పూల అంకమ్మరావు 24 గంటల రన్నింగ్ విభాగంలో అత్యున్నత ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకొన్నారు. 24 గంటల రన్నింగ్ పోటీని శనివారం ఉదయం 7గంటలకు ప్రారంభించి ఆదివారం ఉదయం 7గంటలకు ముగించారు. పోటీలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంకిత్ శర్మ ప్రథమస్థానంలో, అంకమ్మరావు ద్వితీయస్థానంలో నిలిచారు. విజేతలిద్దరూ 2025లో విదేశాల్లో జరగనున్న లావాసా బ్యాక్యార్డ్ అల్ట్రా చాంపియన్ షిప్‌లో ఇండియా తరపున పాల్గొనేందుకు అర్హత సాధించారు. చాంపియన్ షిప్ నిర్వాహకులు విజేతలిద్దరిని ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందజేశారు. అనంతరం 2025 చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు విజేతలిద్దరినీ ఎంపిక చేసినట్టుగా నియామక పత్రాలను అందజేశారు. అంకమ్మరావు మాట్లాడుతూ పూణేలో ఇండియన్ ఆర్మీ విభాగంలో అవల్దార్‌గా విధులు నిర్వహిస్తూ రన్నింగ్ పై ఉన్న మక్కువతో వివిధ రాష్ట్రాలలో నిర్వహించిన రన్నింగ్ చాంపియన్ షిప్‌లలో పాల్గొని, ఎన్నో పతకాలను సాధించానని, లావాసా బ్యాక్యార్డ్ అల్ట్రా చాంపియన్ షిప్ లో ద్వితీయస్థానాన్ని సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంకమ్మరావును తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

మందకొడిగా రియల్ ఎస్టేట్

విశాలాంధ్ర-తాడికొండ : గడిచిన రెండు మాసాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం తాడికొండ పరిసరాలలో కుప్ప కూలిపోయింది. రాజధాని పుణ్యమా అంటూ 2014 నుంచి 2019 వరకు తాడికొండ పరిసరాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగింది. 2019 నుంచి 2024 వరకు వైసీపీ అధికారంలో ఉంది. గత ఐదు సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం నామమాత్రంగా నడిచింది. 2024లో తిరిగి టీడీపీ అధికారంలోకి రావడంతో భూముల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎన్నికల ఫలితాల అనంతరం రెండు మాసాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగింది. గడచిన రెండు మాసాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ముందుకు సాగటం లేదు. రైతులు భూముల ధరలను రూ.కోట్లలో చెబుతున్నారు. వ్యాపారులు ఆ ధరలకు భూములను కొనలేకపోతున్నారు. తాడికొండ అడ్డరోడ్డులో నిత్యం 200 పైబడి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్రోకర్లు ఉండేవారు. అడ్డరోడ్డు సెంటర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్రోకర్లతో కళకళలాడుతూ ఉండేది. నేడు ఆ సెంటర్ వెలవెలబోతుంది. భూములు కొన్న కొందరు వ్యాపారులకు రిజిస్ట్రేషన్ టైం దగ్గర పడుతుండటంతో వ్యాపారులలో ఆందోళన మొదలైంది. కొంత లాభం చూసుకొని వ్యాపారుల కొనుగోలు చేసిన భూములను తిరిగి అమ్ముకుందామంటే కొనే నాథుడు కరువయ్యాడు. ఈ నేపథ్యంలో వ్యాపారులు, రైతుల మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తుతున్నాయి. డిసెంబర్ నుంచి రాజధానిలో పనులు ప్రారంభం అవుతాయని మంత్రి నారాయణ తెలపడంతో అప్పటివరకు వ్యాపారం ముందుకు సాగే పరిస్థితి లేదని వ్యాపారులు, బ్రోకర్లు, రైతులు ఆందోళన చెందుతున్నారు.

విశాలాంధ్ర

మంత్రిని కలిసిన శాస్త్రవేత్త

విశాలాంధ్ర-తెనాలి : ఆహార పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహర్‌ను అంతరిక్ష శాస్త్రవేత్త చందు సాంబశివరావు ఆదివారం తెనాలిలో కలిశారు. గతంలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేసిన సాంబశివరావు జనసేన పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమా చారం. ఈ నేపథ్యంలో తెనాలి మనోహర్ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 26వ తేదీన కిలారు రోశయ్య, సామినేని ఉదయభాను, బాలినేని శ్రీనివాసరెడ్డి తదితరులతో పాటు సాంబశివ రావు జనసేనలో చేరుతున్నట్లుగా సమాచారం.

గిన్నీస్ బుక్‌లో చిరంజీవికి స్థానం తెలుగు ప్రజలకు గర్వకారణం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పద్మవిభూషణ్, డాక్టర్ చిరంజీవికి భారతదేశ చలనచిత్ర పరిశ్రమలో డాన్సుల విభాగంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం దక్కటం పట్ల రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు, జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 150 సినిమాల్లో డాన్సులతో పసి పిల్లల దగ్గర నుంచి పండు ముసలి వాళ్ళ వరకు అలరించిన ఒకే ఒక నటుడు చిరంజీవంటూ కొనియాడారు. 3 నంది, 9 ఫిలింఫేర్ అవార్డులతో పాటూ రఘుపతి వెంకయ్య నాయుడు, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి దేశం అత్యున్నత పురస్కారాలు చిరంజీవిని వెతుక్కుంటూ వచ్చాయన్నారు. తెలుగుజాతికి దొరికిన ఆణిముత్యం చిరంజీవని ఆయనకు ప్రజల ఆశీస్సులు భగవంతుని ఆశీర్వాదాలు సదా ఉండాలని అభిలాషించారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగితే ఊరుకోం: ఎస్సై

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగితే సహించేది లేదని పట్టణ ఎస్సై సంధ్యారాణి హెచ్చరించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో వాహనాల రద్దీ పెరిగిందన్నారు. తోపుడుబండ్ల వ్యాపారులు కేటాయించిన స్థలాలలో మాత్రమే ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించి రోడ్లపైకి వస్తే కేసులు నమోదు చేయడానికైనా వెనుకాడేది లేదన్నారు. నిత్యం రద్దీగా ఉండే పార్కు సెంటర్లోని పండ్లు, పూల వ్యాపారులకు ఆదివారం ఆమె ట్రాఫిక్‌పై అవగాహన కలిగించారు.

డ్రైనేజీ పూడికతీత

విశాలాంధ్ర-మంగళగిరి : స్వచ్ఛతా హి సేవా-2024లో భాగంగా మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి. ఆదివారం మంగళగిరి అర్బన్ పరిధిలో ఇందిరానగర్‌లో డ్రైనేజ్ పూడికలు తీసే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీ వరకూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వార్డులలో ఆరోగ్య సంరక్షణ సేవలు, బ్లీచింగ్, దోమల నివారణ, మందుల పిచికారీ, డంపీల తొలగింపు, మొక్కల పెంపకం, పార్కులను శుభ్రపర్చడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యుత్, నీరు ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగునీరు క్లోరినేషన్ చేయడం, ఆరోగ్యకరమైన జీవితం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి : చంద్రశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పరిశుభ్రమైన భారతదేశాన్ని రూపొందించేందుకు పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరు పని చేయాలని ఎన్‌సీసీ గ్రూపు హెడ్ క్వార్టర్స్ గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్, 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిఎస్ సిద్ధు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం స్థానిక కృష్ణ నగర్ లోని 25 ఆంధ్ర బెటాలియన్ కార్యాలయం నుండి నగరంలోని వివిధ కళాశాలలకు సంబంధించిన 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడేట్స్‌తో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కల్నల్ చంద్రశేఖర్, కల్నల్ సిఎస్ సిద్ధు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ సెంటర్ లు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. రాబోయే భవిష్యత్తు తరాలకు మంచి ప్రకృతిని ఇవ్వాలని, మంచి సమాజం నిర్మిద్దామని ఆయన సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమేపి పూర్తిగా తగ్గించాలన్నారు. ముఖ్యంగా ప్రకృతిని ప్రేమిస్తే ప్రకృతి ప్రజలను ప్రేమిస్తుందని ప్రకృతికి విఘాతం కలిగిస్తే ప్రకృతి ఉగ్రరూపానికి మానవుడు తట్టుకునే పరిస్థితి ఉండదు అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ప్రకృతిని పరిరక్షిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 25 ఆంధ్ర బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ, ఎన్‌సీసీ గ్రూపు హెడ్ క్వార్టర్స్ లెఫ్టినెంట్ కల్నల్ మనోజ్ కుమార్, లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ సింగ్.పి, 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితే, పి.ఐ స్టాఫ్ (ఆర్మీ సిబ్బంది) తదితరులు పాల్గొన్నారు.

మత విద్వేషాలతోనే ప్రపంచంలో అత్యధిక మరణాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచంలో గతంలో మత విద్వేషాలతోనే అత్యధిక మరణాలు జరిగాయని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మారెడ్డి అన్నారు. మత సామరస్యా న్ని పెంపొందించడం ద్వారానే ప్రపంచంలో శాంతిని నెలకొల్పవచ్చని తెలి పారు. ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జనచైతన్య వేదిక హాల్లో 'మత సామరస్యం'పై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో శాంతి సంస్కృతిని పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆధ్యాత్మిక వేత్త చలపతిరావు మాట్లా డుతూ మతం అంటే అభిప్రాయమని, భిన్న మతాలు భిన్న అభిప్రాయాలకు సంకేతమని తెలిపారు. ప్రజలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ సామరస్యంగా జీవించాలని హితవుపలికారు. బ్రదర్ రాజన్న మాట్లాడుతూ ఈ ప్రపంచమంతా విభేదాల చేత, కక్షల చేత ఒకరంటే మరొకరికి పడకుండా చీకటి కోరల్లో చిక్కుకోగా ఏసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి ప్రేమ, క్షమా గుణ మార్గాల ను చూపి సర్వలోకమునకు శాంతికరమైయున్నాడని అన్నారు. ఇస్లామీ ధార్మిక ప్రసంగీకులు మిర్జా గఫ్ఫార్ బేగ్ మాట్లాడుతూ ఇస్లాం అంటే శాంతి అని అర్ధ మని, నిజమైన ముస్లిం తన చేతల ద్వారా, వాక్కుల ద్వారా ఇతరులకు నష్టాన్ని కలిగించకుండా శాంతియుత జీవనాన్ని గడుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావు లూరి రమేష్, ప్రెసిడెంట్ కొమ్మాల పాటి శ్రీనివాసరావు, సెక్రెటరీ కె.సతీ ష్, ట్రెజరర్ టీవీ సాయిరాం, ఎన్. సాంబశివరావు, టి.ధనుంజయ రెడ్డి, సీహెచ్.శివాజీ, గురువారెడ్డి, సుధాకర్, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పద్మలత, ఉన్న సామ్రాజ్యం, చిన సుబ్బారావు, సదాశివరావు, లక్ష్మీనారాయణ, సాయి కిరణ్, హుస్నాబీ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా జస్వంత్ రావు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట మున్సిపల్ కమిషనర్‌గా ఎం.జస్వంత్ రావును ప్రభుత్వం నియమించింది. మున్సిపల్ శాఖలో వెయిటింగ్‌లో ఉన్న జస్వంత్ రావును నరస రావు పేట మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రవిచంద్ర రెడ్డిని మాతృ శాఖలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

అధ్వానంగా గోళ్ళమూడి రోడ్డు

విశాలాంధ్ర-పెదకాకాని : పాతూరు శివాలయం నుంచి గొళ్లమూడి వెళ్ళు దారిలో చిన్నపాటి వర్షం పడితేనే రోడ్డు చెరువును తలపిస్తుంది. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో కొంతమేరకు సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టగా మిగిలిన రోడ్డును ఊరి చివర వరకు కలిపే క్రమంలో పాత రోడ్డు కంటే ఎత్తుగా రోడ్డు వేయడం వలన పాత కొత్త రోడ్లు కలిసిన చోట పగుళ్ళు ఏర్పడి నీరు నిలుస్తూ ఉండటం వలన పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. గతంలో అనేకమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ ఇంతవరకు ప్రయోజనం లేకపోయిందని అన్నారు. అధికారులను సంప్రదిస్తే ఆ రోడ్డు జడ్పీకి సంబంధించిన రోడ్డు మండల పంచాయితీ అధికారులు ఏమీ చేయలేమని చేతులు ఎత్తేయటం జరిగిందన్నారు. ఈ రోడ్డు నుంచి గొళ్లమూడి, ఉప్పలపాడు, నంబూరు గ్రామాలకు సంబంధించిన ప్రజలు పెదకాకాని మండల కార్యాలయాలలో అనేక పనుల నిమిత్తం వస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు.

సామాజిక ధిక్కార కవి జాషువా: గరికపాటి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక ధిక్కార కవి జాషువా అని కేంద్ర విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ గరికపాటి గురజాడ పేర్కొన్నారు. మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి వారోత్సవాల్లో భాగంగా మహాకవి జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని అన్నమయ్య కళా వేదికలో 'జాషువా పద్యానికి పట్టాభిషేకం' అనే అంశంపై సభ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత సభాసదులు డాక్టర్ గరికపాటి గురజాడను ఘనంగా సన్మానించారు. అనంతరం డాక్టర్ గరికపాటి గురజాడ మాట్లాడుతూ జాషువా పద్యాల్లో నవ రసాలు ఉంటాయని ప్రశంసించారు. మహాకవి గుర్రం జాషువా సున్నితమైన మనస్కుడని, అదే ఆయన గొప్ప లక్షణమని తెలిపారు. గుర్రం జాషువా ప్రపంచంలో ప్రతి వస్తువులో భగవంతుడిని చూశాడని తెలిపారు. ఆయన తన కన్న తల్లిని గురించి గొప్పగా కవిత్వీకరించాలని వివరించారు. కన్నతల్లిని ప్రేమించగలిగినవాడే సమాజాన్ని ప్రేమిస్తాడని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది గద్దం ఎలీషా, కవి నాటక ప్రయోక్త దేవరపల్లి ప్రభుదాస్, పినపాటి మోహనరావు, అత్తోట జోసెఫ్, సాహితీ పరిశోధకులు పారా అశోక్, చిట్టిపోతు మస్తానయ్య, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం...: యరపతినేని

విశాలాంధ్ర-గురజాల: ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గం కేంద్రమైన గురజాల టౌన్ లోని రామాలయం వద్ద రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను, ప్రగతిని ఆదివారం యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి "ఇది మంచి ప్రభుత్వం" సదస్సులో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని దానికి నిదర్శనమే ఎన్నికల్లో గెలిచిన వెంటనే పెన్షన్ 4వేలకు పెంచి అంతకుముందు 2నెలలకు కూడా కలిపి మొత్తం 7వేలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని ఆయన తెలిపారు. అదే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మూసివేసిన అన్నా క్యాంటీన్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 175 అన్నా క్యాంటీన్లు ఇప్పటికే ఏర్పాటు చేసి పేదవాడికి కడుపు నింపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. తొలి సంతకం తోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, మెగా డిఎస్సి ఫైల్ మీద సంతకం చేయడం, ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీ జీతాలు ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని యరపతినేని తెలిపారు. ఈ ప్రభుత్వం మనందరి ప్రజల ప్రభుత్వం అని, పార్టీలకు అతీ తంగా గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం అని ఈ సందర్భంగా యరపతినేని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాకాంత్ రెడ్డి, తహసీల్దార్ నగేష్, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీను, మాజీ ఎంపిపి పులుకూరి కాంతారావు, మాజీ సర్పంచ్ గడిపూడి చెన్నయ్య, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, జిల్లా కార్యదర్శి బడిదల శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు పోటు నాగేశ్వరరావు, నలబోతుల రామాంజనేయులు, ఎంపీడీవో ఫణి కుమార్ నాయక్, మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లడ్డు, ప్రసాదంలో నాణ్యత ఉండాలి : ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుమల వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కలకలం రేగడంతో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల ప్రసాదాల తయారీపై దృష్టి సారించింది. ఈ క్రమంలో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ వారి ఆలయంలో లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించి నెయ్యి, జీడిపప్పు, శనగపిండి నాసిరకంగా ఉన్నట్లు తెలపటం కలకం రేపింది. తమకు నచ్చిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టడం తో గుత్తేదారులు నాసిరకం నెయ్యి సరఫరా చేస్తున్నా అధికార యంత్రాంగం ప్రశ్నించలేని పరిస్థితి. తిరుమల ఘటన బయటపడిన తర్వాత జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తనిఖీలు చేపట్టి నెయ్యి జీడిపప్పు శెనగపిండి నాసిరకం ఉన్నట్లుగా గుర్తించారు. అనంతరంశ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మను దర్శించుకూన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వాహణాధికారి, డిప్యూటీ కమిషనర్. జి వి డి ఎన్. లీలా కుమార్. మండల తెలుగు దేశం పార్టీ అధ్య క్షులు. చింతల. సీతారామయ్య. ఆలయ మాజీ చైర్మన్లు, కాకాని శ్రీనివాసరావు కర్ల వెంకట నారాయణ.కర్ల. నాగేశ్వరరావు, ముళ్లపాటి. రాము. ఆలయ ఏ ఇ ఓ ఉమా పతి.ఇంజనీర్ విభాగం ఏ ఇ. రాజు. సూపర్ డెంట్. శ్రీనివాస్. జంగం. ప్రసాద్. ఆలయ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

బీమా ప్రీమియంపై జీఎస్టీ ఉపసంహరించాలి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న 18 శాతం జి.యస్.టిని వెంటనే ఉపసంహరించాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిటి.వి.ఎన్.ఎస్. రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. బందర్ రోడ్ గవర్నర్పేట లోని ఎంబివికేభవన్లో సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్56వ మహాసభ జరిగింది.ఈ సభలో పలు రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టి వి ఎన్ ఎస్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీమా రంగాన్ని మరింత శక్తివంతం చేస్తే జి.డి.పిలో ప్రీమియం వాటా పెరుగుతుందని సూచించారు. బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న 18 శాతం జీ.యస్.టిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 300 మందికి పైగా పార్లమెంట్ సభ్యులను, అనేక మంది కేంద్ర మంత్రులను కలసి వినతిపత్రాలు అందజ ేయటం జరిగిందన్నారు.అనంతరం ఫెడరేషన్ అధ్యక్షులు పి. సతీష్ మాటా ్లడుతూ ఎల్.ఐ.సి. పరిరక్షణ, రిక్రూట్మెంట్, నూతన పెన్షన్ స్కీమ్ రద్దు వంటి సమస్యలతోపాటు అనేక ఇతర పెండింగ్ సమస్యలను చర్చించి వాటిపై తగిన భవిష్యత్ కార్యాచరణను డివిజన్ మహాసభలో రూపొందించామ న్నారు. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు జె. సుధాకర్, ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్, ఎల్.ఐ.సి సీనియర్ డివిజన్ మేనేజర్ జి. సుధాకర్ బాబు, వివిధ ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎస్ జి ఎఫ్ ఏపీ అండర్ 19 ఇయర్స్ ఇంటర్ డిస్టిక్ టేబుల్ టెన్నిస్ బాలికల విజేత కృష్ణాజిల్లా

- బాలురు విజేత ఈస్ట్ గోదావరి

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: ఇంటర్ డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ లో కృష్ణాజిల్లా బాలి కల జట్టు ప్రథమ స్థానాన్ని ద్వితీయ స్థానాన్ని గుంటూరు తృతీయ స్థానాన్నిఈస్ట్ గోదావరి వారు కైవసం చేసుకు న్నారు. బాలుర విభాగంలో ఈస్ట్ గోదావరి వారు ప్రథమ స్థానాన్ని, గుంటూరు ద్వితీయ స్థానాన్ని కృష్ణ తృతీయ స్థానం సాధించినారు. ఈ జట్టు అక్టోబర్ 5 నుంచి 8 వరకు లేహలో జరుగు జాతీయ పోటీ లలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ బహుమతి ప్రధాన ఉత్సవానికి ఇంటర్మీడి యట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సీఎస్ఎస్ ఎన్ రెడ్డి పాల్గొని ఆంధ్రప్రదేశ్ టీం మంచి ప్రదర్శన చూపి రేపు జరగబోవు జాతీయ పోటీలలో మంచి రిజల్ట్ సాధించ వలసిందిగా కోరుతూ అభినందనలు తెలియపరిచారు. అబ్జర్వర్ దుర్గాప్రసాద్ ఏపీటీం ని ప్రకటించినట్లు ఆర్గనైజర్ సెక్రెటరీ వి రవికాంత తెలియజేశారు.

తిరుపతి ప్రసాదంలో కల్తీ నెయ్యి దోషులను కఠినంగాశిక్షించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాలని, కల్తీ నెయ్యి దోషులను శిక్షించాలని నినాదాలు చేస్తూ కృష్ణాజిల్లాలోని మొవ్వ గ్రామంలో ఆదివారం సాయంత్రం పాదయాత్ర నిర్వహించారు. దేవాలయ భద్రత, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా తిరుపతి లో లడ్డు ప్రసాదంలో వాడవలసిన స్థానాల్లో జంతువుల కొవ్వు తో కూడిన పదార్థాలు వాడినట్లు వెలుగు చూడడంతో పలువురు మహిళలు గ్రామంలో పాదయాత్ర నిర్వహించి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డపాటి నాగరాణి, కాకాని రజిని శ్రీ, తాతినేని వాణి కుమారి, మండవ శ్యామల, పొట్లూరి రాజ్యలక్ష్మి, లక్కా ప్రగడ కుమారి, యార్లగడ్డ మణి, చలసాని వాణి, తాతినేని పూర్ణచంద్రరావు, మొవ్వ బుచ్చి రామ రవీంద్రనాథ్ ఠాగూర్, మండవ (బుజ్జి) కోటేశ్వరరావు, మండవ పిచ్చేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, శీలం బాబురావు, ఈడే నాగేశ్వరరావు, నందిపాటి ఆంజనేయులు, కర్ర నాంచారయ్య, సంకుల కోటేశ్వరరావు, పోతార్లంక సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసరాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ సింగ్‌నగర్ ప్రశాంతి నగరలో వరద బాధితులకు నిత్యవసరాలకు పంపిణీ చేశారు. ఆదివారం స్పందన సేవా సమితి, స్పందన వాకర్స్ క్లబ్ కమిటీ సభ్యుల నుంచి విరాళాలు సేకరించి వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. రూ.30వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను 37 మందికి అందజేశారు. సేవా సమితి ఫౌండర్, అధ్యక్షులు ఇమ్మానేని కృష్ణప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ చిన్నం రామకృష్ణ, వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, సన్పదన సేవా సమితి ప్రధాన కార్యదర్శి వీరబాబు, వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మురళి, ఉపాధ్యక్షులు సుబ్బారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ అంటే సేవతో పాటు సమాజ అభివృద్ధి

- జిల్లా గవర్నర్ లయన్ గద్దె శేషగిరి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: లైన్స్ క్లబ్ అంటే సేవతో పాటు సమాజ అభివృద్ధికి లీడర్స్ ని కూడా తయారు చేయడమని జిల్లా గవర్నర్ లయన్ గద్దె శేషగిరి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని బెంజ్ సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన శాఖ స్పార్క్ ను ఆయన ప్రారంభించారు. ఇన్స్టాలేషన్ ఆఫీసర్, ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లైన్ ఆంజనేయులు నూతన క్లబ్ ని ఇన్స్టాల్ చేయడం క్లబ్ ప్రెసిడెంట్ గా లైన్ డాక్టర్ రమేష్ బావిశెట్టి, సెక్రటరీ క్రాంతి కుమార్, ట్రెజరర్ నున్న సాంబశివరావు గారితో ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ మెంబర్షిప్ చైర్ పర్సన్ శ్రీనివాసులు, సర్వీస్ చైర్ పర్సన్ హనుమ కుమార్, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ శివశంకర్, క్లబ్బు మార్కెటింగ్ చైర్ పర్సన్ రామారావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మదన్ మోహన్, సాయి కృష్ణ, శ్రావణి, రమాదేవి, జయరాజు లతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమానికి డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ లైన్ ఈశ్వర్ , జి ఎమ్ టి డిస్టిక్ కోఆర్డినేటర్ లైన్ రవీంద్ర , జిఎస్టి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చక్రధర్ , జిఎంటి ఫ్యామిలీ అండ్ ఉమెన్స్ స్పెషలిస్ట్ లైన్ అక్కినేని లక్ష్మీ , డిస్టిక్ అడ్మినిస్ట్రేటర్ లైన్ తుమ్మల రమేష్ బాబు, రీజియన్ చైర్ పర్సన్ లైన్ అడ్వకేట్ బండి జ్యోతి హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

26 నుంచి మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ (బిఎఫ్ఎఫ్) తేదీలను మింత్రా ప్రకటించింది. ఈ 26 సెప్టెంబరు 2024న ప్రారంభం అవుతున్న బీఎఫ్ఎఫ్ ఎడిషన్‌కు బోట్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. ఈ ఉత్సవం సుమారు 3.4 మిలియన్ స్టైల్స్‌ను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ ఉత్సవాల్లో దేశీయ, అంతర్జాతీయ, స్వదేశీ విభాగాలలో 9700 కన్నా ఎక్కువ ప్రముఖ బ్రాండ్‌లు పాల్గొంటాయి. మింత్రా ఇన్సైడర్స్, మింత్రా లాయల్టీ ప్రోగ్రామ్ సభ్యులు 24 గంటల ముందుగానే, ఈ నెల 25వ తేదీన బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌కి ముందస్తు యాక్సెస్ పొందుతారు

జిల్లా వాకర్స్ క్లబ్ 3 వ కేబినెట్ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జిల్లా వాకర్స్ క్లబ్ కేబినెట్ 3 వ సమావేశం ఆదివారం యునైటెడ్ కాలేజి ప్రాంగణం లో జిల్లా వాకర్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ చిన్నం రామ కృష్ణ ఆద్వర్యంలో జరిగింది.ఈ సందర్భముగా రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వాకర్స్ క్లబ్ ల అభివృద్ధి గురించి మాట్లాడారు.ఈ సమావేశం లో సీనియర్ వాకర్స్ పాస్ట్ గవర్నర్లు శ్రీ డాక్టర్ఎం వి రావు,రావి కృష్ణా రావు, ఏ.అమర్నాథ్ చిన్నం శ్రీదేవి.బ్రహ్మదేశం వసంత్ కుమార్,కృష్ణప్రసాద్,వెల్లంకి నాగ భూషణం,విజయ లక్ష్మి .సనకా సుబ్బారావు. కొండాయ గుంట రాము.జిల్లా వ్యాప్తంగా వాకర్స్ నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వరద బీభత్సానికి గురై నిస్సహాయులుగా మారిన వరద బాధిత కుటుంబాలకు గుడ్లవల్లేరు హై5 యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాధిత కుటుంబాలకు అందించే నిత్యవసర సరుకుల పంపిణీ ఆటోను గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్లో జెండా ఊపి ప్రారంభించిన హై5 యూత్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షురాలు శ్రీమతి కొల్లిపర అనసూయ పార్థసారథి ప్రారంభించారు. అనంతరం ఈ సరుకులను విజయవాడ లోని సింగ్ నగర్, వాంబే కాలనీ, పైపులరోడ్డులో గల వరద బాధిత కుటుంబాలకు ఫౌండేషన్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా హై5 యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోట్రు నాగబాబు మాట్లాడుతూ ఇప్పటివరకు 5000 పైచిలుకు బాధితులకు ఆహారపొట్లాలను అందించగా వరద ప్రభావం తగ్గుముఖం పట్టడంతో 770 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, కూరగాయలు, బిస్కెట్ ప్యాకెట్ లాంటివి అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హై5 యూత్ ఫౌండేషన్ సెక్రటరీ కళివరపు రంగారావు, ఉపాధ్యక్షులు పత్తిపాటి రవి, సహాయ కార్యదర్శి మంద సాంబశివరావు, మీడియా కన్వీనర్ నూకతోటి నాగరాజు , సభ్యులు దుర్గరాజు, బోడపాటి రాజు కూమార్ , దేవి వెంకటేశ్వరరావు, డివివి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.